జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 01 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 207 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

**కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్స్టర్డ్ ఫర్నిచర్‌పై 25శాతం కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు**

వాషింగ్టన్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14

మిగతా12లో..

## చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

**తాజాగా మరో రూ.1420 పెరుగుదల**

**లక్షా 61వేలకు చేరిన కిలో వెండి**

హైదరాబాద్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి

మిగతా 2లో..



## దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు. ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. నగరంలోని వేలాది మంది ఈ మండపాలను దర్శించి పూజల్లో పాల్గొంటారు. ఈ ఏడాది దుర్గా పూజ సెప్టెంబర్ 28న ప్రారంభమైంది. అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ఈ వేడుకలు ముగుస్తాయి.






# సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

### శాలువాకప్పి అభినందించిన రేవంత్ రెడ్డి

### ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్ పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ

మిగతా 2లో..



## హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

### డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు

వాషింగ్టన్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం,

మిగతా 12లో..




# గ్యారంటీలకు టాటా చెప్పిండు

### హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ హరీష్ రావు

సిద్దిపేట,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్

మిగతా 2లో..






## చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**కట్టడం కూలి 9మంది కూలీలు మృతి**

చెన్నై,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

మిగతా 12లో..

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

హైదరాబాద్, సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి

మిగతా 12లో..

## బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్

హైదరాబాద్,సెప్టెంబర్30 ): రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.



# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్
- బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్

హైదరాబాద్,సెప్టెంబర్30: నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ

మిగతా 12లో..






## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం

తిరుమల,సెప్టెంబర్30 : తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం,

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఆదివాసీల అస్తిత్వ సమస్య !

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉ ంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ధి కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

# సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

**మొదటిపేజీ తరువాయి..**

శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్



వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ఫైనల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ఫైనల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ఫైనల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ఫైనల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# గ్యారంటీలకు టాటా చెప్పిండు



**మొదటిపేజీ తరువాయి..**

నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి బాకీ పడ్డాడన్నారు. గ్రీన్ ఛానల్ పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నావు కనీసం తిండి పెట్టే పరిస్థితి లేదన్నారు. గుంత పడితే ఫోన్ చేయండి అని ఆర్‌అండ్ బి మంత్రి కోమటిరెడ్డి అంటారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు. మల్లన్న సాగర్ నుండి మూసిల నీళ్లు పోస్తా అని 7000 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించాడు. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి..**

రాత్రికి ధ్వజావరోహణంతో



బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉ త్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు.

## నార్సింగ్‌లో ఎఫ్‌టిఎల్ ఆక్రమించి నిర్మాణాలు

### ఆదిత్య వింటేజ్ నిర్మాణాలను అడ్డుకోని సర్కార్
### హైడ్రా తీరును తప్పుపట్టిన ఎంపీ రఘునందన్

హైదరాబాద్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్‌ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.



## సిమెంట్ లోడుతో గంజాయి సరఫరా

హైదరాబాద్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వాటిని సరఫరా చేసే వారు కొత్త మార్గాలతో వెళుతున్నారు. సిమెంట్ బ్యాగుల మాటున గంజాయిని సరఫరా చస్తూ పట్టుబడ్డారు. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది.

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

**మొదటిపేజీ తరువాయి..**

నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు.




చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

## చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

**మొదటిపేజీ తరువాయి..**

ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు



చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

### బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పీసీసీ చీఫ్

హైదరాబాద్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉ న్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

## రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు

ఫ్లెక్సీలు తొలగిస్తున్న అధికారులు






**జైపూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండల కేంద్రంలో వివిధ పార్టీల ఫ్లెక్సీలను అధికారులు మంగళవారం తొలిగించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్లెక్సీలు, జెండాలు, హోర్డింగ్‌లు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీపతి బాపురావు, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్,పంచాయతీ కార్యదర్శులు ఉదయ్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో గుండా రాధిక సురేష్ గౌడ్



**జైపూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన గుండా రాధిక సురేష్ గౌడ్ సర్పం చ్ బరిలో పోటీకి దిగుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటూ కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్నమన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వారి సేవలను గుర్తించి మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీ అభ్యర్థిగా ప్రకటించి తనకే మద్దతు తెలుపాలని కోరారు.

## రెండు రాష్ట్రాల మార్షల్ ఆర్ట్స్‌లో ఖానాపూర్ వాసుల ప్రతిభ




**ఖానాపూర్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మహారాష్ట్ర రెండు రాష్ట్రాల మార్షల్ ఆర్ట్స్ లో నిర్మల్ జిల్లా ఖానాపూర్కు చెందిన వాసులు అత్యంత ప్రతిభను చాటి పురస్కారం పొందారు మంకీ ఫిట్స్ కుంగ్ ఫు స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని నాగోల్ ప్రాంతంలో జరిగిన మూడు రోజుల పోటీ క్రియాలో తెలంగాణ మహారాష్ట్రకు చెందిన పలువురు మార్షల్ ఆర్ట్స్ కళాకారులు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు ఇందులో స్కారింగ్ కటాస్ స్టిక్ ఫైటర్ పోటీలను గ్రాండ్ మాస్టర్ సిహెచ్ మదన్ కుమార్ నిర్వహించారు ఖానాపూర్ ఖానాపూర్ కరాటే బ్లాక్ బెల్ట్ త్రిబుల్ షూటర్స్ లోకిని రాము తుదిగని రాజలింగు గుగ్గిళ్ల చంద్రశేఖర్ గౌడ్లు ప్రతిభ కనబరిచి గ్రాండ్ మాస్టర్ మదన్మోహన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను పొందారు ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్అల్లూరి రాజారావు హైకోర్టు అడ్వకేట్ మంకీ పేస్ట్ కుంగ్ ఫు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు రెండు రాష్ట్రాల్లో జరిగిన మాస్టర్ హార్స్‌లో ప్రతిభ కనబరిచిన ఖానాపూర్ వాసులకు మాస్టర్ హాట్స్ కరాటే అభిమానులు శ్రేయోభిలాషులు ఖానాపూర్ పట్టణ ప్రజలు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

## ఓకేఆర్ ఫౌండేషన్ తరపున మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మిక సిబ్బందికి కొత్త బట్టల పంపిణీ

చేసిన ఫౌండర్ కృష్ణంరాజు



**ఖానాపూర్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యుల వలె ఓకే ఆర్ ఫౌండేషన్ తరపున తమకు కొత్త బట్టలు పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందని ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ కార్మిక సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు మంగళవారం స్థానిక పద్మశాలి భవన్లో ఓకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణంరాజు మిత్ర బృందం ఆధ్వర్యంలో 45 మంది పరిశుద్ధ సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించారు పట్టణానికి చెందిన కృష్ణంరాజు పలు స్వచ్ఛంద పేద బాధిత కుటుంబాలకు సహకారం ఎల్లవేళలా సమకూర్చుడం హర్షనీయమని పట్టణవాసులు కృష్ణంరాజును కొనియాడారు.

# ఊరు, వాడ ఏకమై కదలాలి...





**వాంకిడి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** కొమ్రాన్ భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి దమ్మ చక్ర పరివర్తన్ దినం ఘనంగా జరుపుకోవాలి. అశోక్ విజయదశమి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, 69వ ధర్మచక్రా పరివర్తన్ దినాన్ని ఘనంగా నిర్వహించడానికి ఊరువాడ ఏకమై కదలాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం, రమాబాయి మహిళా మండలి, నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం వాంకిడి మండలంలోని ఖమన, వాంకిడి, బంబారా, గ్రామాలలో ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు.అంబేద్కర్ వాదులకు బౌద్ధులకు ఎంతో పవిత్రమైన నాగపూర్ దీక్ష భూమిని దర్శించుకోవడం అదృష్టమని ఇట్టి పవిత్ర భూమిని ప్రతి ఒక్క దళితుడు దర్శించుకోవాలని వారన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామంలో పంచశీల జెండాను ఆవిష్కరించి ధమ్మ చక్ర పరివర్తన్ దినాన్ని ఘనంగా నిర్వహించాలని వారు పిలుపుని చ్చారు. 1956 అక్టోబర్ 14 ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాగపూర్ కేంద్రంగా ఆరు లక్షల మందికి బౌద్ధ ధమ్మ దీక్ష ఇచ్చారని, డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలను పొందు తున్న ప్రతి ఒక్కరూ ధమ్మ చక్ర పరివర్తన దినాన్ని నిర్వహించుకోవా ల్సిన అవసరం ఉన్నదని వారన్నారు. కేవలం బాబాసాహెబ్ అందించిన రిజర్వేషన్ ఫలాలను పొందడమే కాకుండా బాబాసాహెబ్ ఆశలను సాధించడానికి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

**ధమ్మ దీక్ష యాత్రకు ఘన స్వాగతం**

అక్టోబర్ 2న నాగపూర్ పట్టణంలోని దీక్ష భూమిలో నిర్వహించ దమ్మ చక్ర పరివర్తన్ దినాన్ని పురస్కరించుకొని ఈనెల 29 నుండి రెండో తేదీ వరకు మంచిర్యాల్ నుండి నాగపూర్ పట్టణంలోని దీక్షభూమి వరకు చేపట్టిన ధమ్మ దీక్షయాత్ర సోమవారం రాత్రి వాంకిడి మండలానికి చేరుకోగా మండల బౌద్ధ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. మంచిర్యాల నుండి మహారాష్ట్రలోని నాగపూర్ పట్టణం వరకు నిర్వహించే దమ్మయాత్రకు మంచిర్యాలకు చెందిన యశ్వంత్ మహారాజ్ నాయకత్వంలో ఈ యాత్ర కొనసాగుతుందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ తెలిపారు. యాత్ర కొనసాగే దారి పొడవున దాదాపు 100 కు పై గ్రామాలను, పట్టణాలను సందర్శించుకుంటూ ప్రజలను భౌద్ధ యాత్రకు చైతన్యం చేస్తూ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే,సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహూజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు పాండుజి జాడే,ఆశన్ యశ్వంత్ మహారాజ్, ఆర్ పి ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు, గుడిసెల అజయ్, రావుల నిఖిల్, శరత్, బెండర గ్రామానికి చెందిన బౌద్ధ సమాజ్ అధ్యక్షులు, కమన గ్రామ అధ్యక్షులు శేఖర్, బౌద్ధ పాసకులు కిషన్ కోబ్రాగడే, శంకర్, గేడామ్ హిరిషన్, అరుణ్, రమేష్, శ్రీధర్, ఇంద్రజిత్ ,విఠల్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విదేశాల్లో బతుకమ్మ రీలు చేసి బహుమతి పొందిన బెల్లంపల్లి వాసి

- బతుకమ్మ గొప్పతనం చాటిన ఆవుల స్రవంతి
- బహుమతి ప్రధానం చేసిన తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం డీసీ వ్యవస్థాపక అధ్యక్షురాలు, కవిత చల్ల





**బెల్లంపల్లి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఎంతో పవిత్రంగా, ప్రత్యే కంగా భక్తిశ్రద్ధలతో తెలంగాణ ఆడపడుచులు, సంవత్సరానికి ఒకసారి ఆడుకునే బతుకమ్మ ఆటకు, తెలంగాణలోనే కాకుండా, విదేశాల్లోనూ ఆదరణ ఉందని, చాటి చెప్పారు.

మన తెలంగాణ ఆడపడుచులు, తెలం గాణ రాష్ట్ర మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ఆవుల స్రవంతి మరియు స్నేహితులు. వివరాల్లోకి వెళ్తే, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్స్ చదివిన బెల్లంపల్లి కి చెందిన ఆవుల కొమురయ్య, నిర్మల దంపతుల కూతురు, ఆవుల స్రవంతి, భర్తతోపాటు విదేశాలకు వెళ్లిన స్రవంతి, ఉద్యోగం చేస్తూనే, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ ఆటపై తన స్నేహితులతో కలిసి బతుకమ్మ ఆట రీల్స్ చేశారు, తెలంగాణ డెవల ప్మెంట్ ఫోరం డిసి 25వ వార్షికోత్సవం సందర్భంగా వాషింగ్టన్ డిసి వర్జినీయాలో ఏర్పాటుచేసిన, 20వ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బెల్లంపల్లికి చెందిన ఆవుల స్రవంతి, స్నేహితులు, బతుకమ్మ ఆట, పాటల్లో పాల్గొని మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా, స్థానిక ప్రముఖ గాయని, కె.ఎస్.చైత్ర, హాజరు కాగా, టిడిఎఫ్ డిసి వ్యవస్థాపక అధ్యక్షురాలు, కవితా చల్ల, చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకున్నారు.

# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్








**నిర్మల్, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి) :** నిర్మల్ కేంద్రంలో గల ఆదర్శ్ నగర్ బస్తీ, మంజులపూర్‌లో ఈరోజు హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ కార్యవాహ శ్రీ రాజులవార్ దిగంబర్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్.మంజులపూర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్నూరు కాపు సంఘములో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్త శ్రీ రాజులవార్ దిగంబర్ (ఇందూర్ విభాగ్ కార్యవాహ) ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీ శ్రీ శ్రీ సద్గురు మహాదేవ స్వామి (మహాదేవ ధర్మ పీఠం, గుడిమెట్, కామారెడ్డి) మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ఎస్ఎస్‌ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్య క్రమంలో జిల్లా సహ కార్యవాహ మంచిరాల నాగభూషణం, కిన్నెర్ల రవి, నార్లపురం రవీందర్, వల్లెపు శివ, నారి విక్రమ్, అయిండ్ల సాత్విక్, తాండ్ర సుశాంత్, చిన్నయ్య, సుదర్శన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా

- నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి - గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా
- ప్రతి గ్రామ అభివృద్ధికి తనవంతుగా కృషి - అధైర్య పడకండి అభివృద్ధి తన ప్రథమ కర్తవ్యం
- అందరూ కలిసిమెలిసి ఉండాలి - ఐక్యమత్యంతో సాగాలి - బోథ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**బోథ్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి.చిన్న దన్నూర్, బిర్లా గొంది గ్రామాలను మంగళవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. ఈ క్రమంలోనే ఆయా గ్రామాలలోని కొలువైన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా బిర్లా గొంది గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని దుర్గమ్మను వేడుకున్నట్లుగా తెలిపారు. అంతేకాకుండా ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే కాకుండా, మౌలిక వస తులు ఏర్పాటు అయ్యేలా చూస్తానని తెలిపారు. ప్రజలందరూ కలిసి మెలిసి భక్తి భావనతో ఆధ్యాత్మికంగా సాగుతూ, పండుగలను ఐక్య మత్యంతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి శరన్నవరాత్రులు

61 రకాలతో అమ్మవారికి నైవేద్యం





**నిర్మల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ కేం ద్రంలోని స్థానిక కాల్వ గడ్డలో అమ్మవారి శరన్నవ రాత్రి ఉత్సవాలను శ్రీ విశ్వేశ్వరా ఆంజనేయ దుర్గా మండలి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులలో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు ఈ రోజు మహాగౌరి దేవి రూపంలో భక్తు లకు దర్శనం ఇచ్చారు. ఇందులో భాగంగా అమ్మవా రికి 61 రకాల నైవేద్యాలను నివేదన చేయండం జరిగింది. ప్రజలు సుఖషాం తులతో, ఆయురారోగ్యా లతో, అష్టైశ్వర్యాలతో ఉండాలి అని దేవిని వేడుకు న్నారు. స్థానిక పురోహితుడు మంగళంపల్లి. దత్తా త్రేయ శర్మ మాట్లా డుతూ ఇలాగే కమిటీ సభ్యులు భక్తి భావనతో మెదలాలని, ప్రతీ కార్యక్ర మం విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం వేద ఆశీర్వాదం చేసి తీర్థ, ప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గా మండలి కార్య వర్గ సభ్యులు,సేవా స్వాములు, మహిళా మాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన యువ నాయకుడు



**రెబ్బెన సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** సంఘం శంకర్ : కొమురం భీం (అసిఫాబాద్) జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు ఆధ్వర్యంలో రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన సంఘం శంకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో రెబ్బెన కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**జన్నారం, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేం ద్రంతో పాటు మండలం లోని పలు గ్రామాలలో సోమవారం జరిగిన బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆడారు.ఎంగిలి బతుకమ్మ తో ఆదివారం ప్రారంభమైన బతుకమ్మ సోమవారం రోజు సద్దుల బతుకమ్మతో ముగిసింది. మండల కేంద్రంలోని వాగు సమీపంలో ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ వేడుకలలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొని మహిళల తో పాటు ఆడి వారిని ఉత్తేజపరిచారు.ఆడపడుచులందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మహిళలు,రామ్ నగర్ కాలనీ లతో పలు కూడలి లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్,ఎస్.ఐ గొల్లపెల్లి అనూష లు పాల్గొని వారితో పాటు బతుకమ్మ ఆడారు.ఆర్యవైశ్య మహిళలు ఏర్పాటు చేసిన బతుకమ్మ వద్ద మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జక్కు భూమేష్,వర్తక సంఘం అధ్యక్షుడు వొజ్జల వామన్ మరియు వైశ్యులంతా కలిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, పూలతో భగవంతుని పూజిస్తాము కానీ బతుకమ్మ పండుగ రోజున పూలనే దైవంగా భావించి పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు.

## బాబా సాహెబ్ ఆశయానికి మరింత జీవం పోయాలి

- బౌద్ధ గురు బంతే భరద్వాజ్, యశ్వంత్ మహారాజ్



**వాంకిడి, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) :** భారతదేశంలో బౌద్ధానికి తిరిగి జీవం పోసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయానికి మరింత జీవం పోయాలని, ఆశయా సాధన కోసం అనునిత్యం మనం కూడా బౌద్ధం వైపు నడవాలని మంచిర్యాల్ పట్టణానికి చెందిన బౌద్ధ గురు బంతే భరద్వాజ్,యశ్వంత్ మహారాజ్ అన్నారు. మండలంలోని కమన గ్రామంలో నిర్వహించిన బౌద్ధ ధమ్మ యాత్ర ప్రచార సభలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జ్ఞాన సమాజం వైపు దృష్టి సారించాలని విశ్వ జ్ఞాని అయినటువంటి బాబాసాహెబ్ ఎన్నో కష్టాలను ఎదుర్కొని తమకు ఒక దశా దిశా చూపించారని ఈ విషయాన్ని మనం ఎప్పటికీ మరువ కూడదని వారు అన్నారు. నేడు అసత్యాన్ని సత్యంగా చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని జ్ఞానం వైపు నడవకుండా అడ్డుకుంటున్నారని,ఈ దుష్ట ప్రచారాన్ని తిప్పి కొట్టి మనం బాబాసాహెబ్ చూపించిన జ్ఞానం వైపు నడవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, బుద్ధ పూలే అంబేద్కర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గెడ హిరిషాన్, బౌద్ధ సమాజ అధ్యక్షులు శేఖర్ ఉపాసకులు, కిషన్ కోబ్రాగాన్, శంకర్, రమాబాయి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# కాల్లూర్ పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న మండల అధికారులు, గ్రామ ప్రజలు

– సామాజిక మాధ్యమాల ద్వారా ఎస్సీ, ఎస్టీలపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపేలా సుప్రీంకోర్టు తీసుకున్న తాజా నిర్ణయం సానుకూలమని అన్నారు. మండల రెవిన్యూ గిర్దావరి రాములు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి



**చిన్నంబావి మండలం సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి :మండల పరిధిలోని కాల్లూరు గ్రామంలో మంగళవారం ప్రజా హక్కుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మండల రెవిన్యూ గర్ధావరి రాములు మాట్లాడుతూ -మీ గ్రామంలో ఇప్పటికి ఎవరైనా అంటరానితనం పాటిస్తే మా మండల రెవిన్యూ ఆఫీస్ కి వచ్చి పిర్యాదు చేస్తే అట్టి వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ -మీ గ్రామంలో ఏ ఒక్కరు కూడా అంటరానితనం పాటించకుండ అందరు కలసి,మెలసి ఉంటున్నందుకు గ్రామ ప్రజలందరికి అభినందనలు. గ్రామస్తులందరు ఏకగ్రీవంగా ఈ విషయం చెప్పడం చాలా ఆనందంగా ఉంది. ఇక ముందు కూడా ఇలాగే అందరు కుల,మత బేధాలు లేకుండా అందరు కలిసి,మెలసి ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమన్నారు. అయినా ఇప్పటికి మన దేశంలో అక్కడక్కడ అంటరానితనం పాటిస్తూ దేవాలయాలలోకి రానివ్వకపోవడం,ఒకవేళ ఎవరైనా వచ్చినా వారిని అడ్డుకోవడం,పైగా వారికి జరిమాన విధించడం,గ్రామ బహిష్కరణ చేయడం,శిరోముండనం చేయించడం లాంటి వికృత చేష్టలు చేయడం మనం పత్రికలలో చూస్తూనే ఉన్నాం. పైగా కులాంతర,మాతాంతర వివాహాలను అడ్డుకుంటూ, వీలైతే చంపడం లాంటి పనులు చేయడానికి వెనుకంజ వేయడం లేదు. నేను 24 సంవత్సరాల క్రితం మక్తల్ లో పనిచేసేటప్పుడు పక్కనే ఉన్న ఉట్కూరు మండలంలోని హోటల్లలో రెండు గ్లాసుల పద్ధతి ఉండేది. బహుశా ఇప్పుడు లేకపోవచ్చు. ఈ కంప్యూటర్ యుగంలో ఉన్న మనం ఇంకా బూజు పట్టిన పాత పద్ధతులను మరచిపోయి అందరం కుల,వర్గ,మత బేధాలు లేకుండా కలసి,మెలసి ఉంటేనే ఏదయినా సాధించగలం. మన పవిత్ర భారతదేశానికి వన్నె తేగలం. ప్రస్తుతం సోషల్ మీడియా,ఆన్లైన్లో దుర్వినియోగం చేస్తూ ఎస్సీ,ఎస్టీలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ఎస్సీ,ఎస్టీ చట్టం కింద అలాంటి వారిపై కేసు నమోదు చేసి నేరుగా జైలుకు పంపాలని ఇటీవలే సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకోవడం ప్రశ%శీ%స నీయంఅన్నారు. రాబోయే దసరా పండుగ శుభ సందర్బంగా అందరికి ముందస్తు దసరా శుభాకాంక్షలు. అందరి జీవితాలలో అన్ని రంగాలలో విజయం సిద్ధించాలని విజయదశమి పండుగ సందర్బంగా ఆకాక్షించారు. అనంతరం గ్రామ షెడ్యూల్డ్ కులాల యువకులు, పెద్దలు తమ అనుభవాలు, అభిప్రాయాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ గిర్ధావరి రాములు,కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ షెడ్యూల్డ్ కులాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అడ్డాకుల. సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి )** దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం, శాఖాపూర్ చెరువు కట్టపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,హౌ సింగిల్విండో అధ్యక్షులుహౌ మద్దూరి జితేందర్ రెడ్డి, ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, పొన్నకల్ మహిముద్, మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు బొక్కల పల్లిహౌ తిరుపతిరెడ్డి,హౌశాఖాపూర్ మాజీ సర్పంచ్హౌగోద జయన్న గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, మాజీ ఎంపీటీసీహౌరంగన్న గౌడ్, మండల సీనియర్ నాయకులుహౌదేవేందర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్ గౌడ్, రాజు నాయక్, కోటాల రాజేందర్, నరేందర్ రెడ్డి, యాదయ్య, బొడ్డు రమేష్, శ్రీశైలం, పొన్నకల్ కృష్ణయ్య, సూర్య మోహన్ రెడ్డి, కొండన్న, కదిరె శ్రీనివాస్ యాదవ్,బి. కృష్ణయ్య,హౌవిలుసరి బాలరాజు, రఫీ, నక్క రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కిన్నెర దానియేలు, మహేష్ యాదవ్, జహంగీర్ గోరి,యం. డేవిడ్, కృష్ణయ్య యాదవ్, వెంకటేష్, మునగల చంద్రకాంత్, దేవన్న, శేఖర్, హర్యానాయక్, శ్రీను, తిరుపతి, రాము, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,హౌకార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు





**మల్దకల్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 9వ,రోజు చాలా ఘనంగా జరిగాయి. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి ఆలయ పూజారి శ్రావణ్ విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిమణులు సామూహిక కుంకుమార్చన, భక్తి గీతాలు, కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులభాంధవులు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎర్రవల్లి మండల స్థానిక సంస్థ ఎన్నికల సన్నాహక సమావేశం

– ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం రోజున ఎర్రవల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆశావాహులతో కలసి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా గ్రామాల రిజర్వేషన్లు దృష్టిలో ఉంచుకొని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు మరియు సర్పంచ్ స్థానాలకు కావలసిన నాయకులను గుర్తించి వారి వారి అభిప్రాయాలను సేకరించి కాంగ్రెస్ పెద్దలైన మాజీ శాసన సభ సభ్యుడు సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమం చేపట్టారు. వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అందిస్తున్నది కనుక ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజా పాలన ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించి అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా ప్రయత్నం చేయాలని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో షేక్ పల్లి నర్సిరెడ్డి,దేవాలయ డైరెక్టర్ రుక్మానందా రెడ్డి, మాణిక్య రెడ్డి,కొందపేట నరసింహులు, సోమనాద్రి హుస్సేన్, అల్లబాకష్, యువరాజు, మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ, జిల్లా ఎస్ఎస్సీఎల్ నాయకులు డీకే మాదిగ

**కొల్లాపూర్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి.** ఆర్టీసీ శ్రామిక్ %డ% హెల్పర్, కే. ఆంజనేయులు, అలియాస్ మీసాల నాయుడు, పదవి విరమణ విరమణ డీకే మాదిగ పూలమాలవేసి, శాలువతో సన్మానించి. చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామానికి చెందిన అంజనేయులు అలియాస్ మీసాల నాయుడు ఆర్టీసీ సంస్థకు ఆయన అందించిన సేవలు గురించి డీకే మాదిగ మాట్లాడుతూ, ఆర్టీసీ గ్యారేజీలో హెల్పర్ గా పనిచేస్తున్న మీసాల నాయుడు ఆర్టీసీకి ఎనలేని సేవలు అందించారని. నాగర్ కర్నూల్ డిపోలో ఐదు సంవత్సరాలు పనిచేసి అదే విధంగా అచ్చంపేట డిపోలో ఐదు సంవత్సరాలు పని చేసి, 2014 ఫిబ్రవరి 28వ తేదీన కొల్లాపూర్ డిపో ఆవిర్భవించిన తర్వాత కొల్లాపూర్ డిపోలో 11 సంవత్సరాలుగా విధులు నిర్వహించి, చాలా చురుకుగా పని చేసి, చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలిసి మెలిసి ఉండి,గ్యారేజీ ఉన్నత అధికారులు ఏ పని చెప్పినా తూచా తప్పకుండా, అన్ని పనులు చేసిన. ఆర్టీసీ కార్మికుడు, కే. ఆంజనేయులు అలియాస్ మీసాల నాయుడు అందరి అభిమానంతో గర్వ ప్రతిష్టలు దక్కినందుకు వారికి వారి కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అతను రిటైర్మెంట్ అయినా కూడా చాలా చురుకుగా ఉండే వ్యక్తి కాబట్టి, అతనికి కచ్చితంగా మళ్లీ కాంటాక్ట్ బేసిక్ కింద మళ్లీ కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో విధుల్లోకి తీసుకోవాలని డీకే మాదిగ తెలిపారు. పదవి విరమణ పొందిన మీసాల నాయుడు కుటుంబము, వారి పిల్లాపాపలు వాళ్ళ కుటుంబ సభ్యులు అష్ట ఆయుష్ ఆయుర్యారోగ్యాలతో వర్ధిల్లాలనిభగవంతుని ఆశీర్వాదాలు ఉండాలి.




## గ్రామ పంచాయతీలో నిధుల గోల్ మాల్

– చిన్నమారూర్ గ్రామం

–మాజీ సర్పంచ్‌పై గ్రామ ప్రజల ఆగ్రహం రూ. 4. 29. 299/– లక్షల రికవరీ చేయాలని డిమాండ్





**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** "చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామ పంచాయతీ నిధుల విషయంలో గోల్‌మాల్ జరిగిందంటూ గ్రామ ప్రజలు మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సర్పంచ్ పదవి ముగిసి రెండేళ్లు గడిచినా, అడ్వాన్స్‌గా తీసుకున్న రూ. 4,29,299/– పంచాయతీ ఖాతాలో ఇంకా జమ చేయలేదని మాజీ సర్పంచ్ గిరెడ్డి జ్యోతి తిరుమల రెడ్డిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి గ్రామ పంచాయతీలో ఉన్న నిధులను అభివృద్ధి పేరుతో అడ్వాన్స్ తీసుకున్నారు 2019 నుండి 2023 వరకు సర్పంచ్‌గా పనిచేసిన జ్యోతి తిరుమల రెడ్డి, సిఎఫ్‌సి, ఎస్ఎఫ్‌సి, జిపి నిధులను గ్రామాభివృద్ధి కోసం కాకుండా, సెగ్రిగేషన్ షెడ్డు, డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణం, స్మశానవాటిక నిర్మాణాల పేరుతో అడ్వాన్స్ రూపంలో తీసుకున్నారని గ్రామస్థులు తెలిపారు. అయితే ఈ నిధులు తిరిగి పంచాయతీ ఖాతాలో జమ చేయకపోవడం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం. చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఆడిట్ రిపోర్టులో స్పష్టంగా ఉన్న ఈ అంశంపై ఇప్పటి వరకు మండల ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు విమర్శలు. గుప్పిస్తున్నారు. అంతేకాదు, ఈ నిధులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్నవని ఆడిట్ అధికారులు తమ రిపోర్టులో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం ఇప్పటివరకు రికవరీ చేయలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తక్షణ చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు మాజీ సర్పంచ్ నుంచి డబ్బులు రికవరీ చేసి పంచాయతీ ఖాతాలో జమ చేయాలని, తద్వారా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు సహకరించాలని గ్రామ ప్రజలు మండల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయుడు, ఉపసర్పంచ్ బాలపీరు, గుడెపు శివారెడ్డి, గుండా వెంకటస్వామి, మద్దెల కృష్ణయ్య, కేతపోగు బుడ్డయ్య, బీంపోగు తిరుమలేష్, మద్దూరి రామకృష్ణ, మద్దూరి రాజు, గుంపు నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.ం

## చిన్నమారుర్ గ్రామంలో దుర్గ మాతకు ప్రత్యేక పూజలు

– దేవాలయ కమిటీ సభ్యులు గుండా వెంకటస్వామి, దాడి శంకర్ రెడ్డి

– గ్రామ రైతు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో

**చిన్నంబావి.మండలం సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** "చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామంలో గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల్లో సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొలువైన దుర్గ మాత కార్యక్రమాలు ఘనంగా ప్రతి రోజు నిర్వహించడం జరుగుతుంది. దేవి నవరాత్రుల్లో భాగంగానే గ్రామ ప్రజలందరూ దుర్గామాత దేవి దర్శనం చేసుకోవడం జరిగింది. వందలాదిమంది భక్తులతో ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాలు కిటకిటలాడుతూ జన సందోహంతో ఆనంద ఉత్సవాలతో సంబరాలు నిర్వహించడం జరిగింది. గుడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎన్నో కష్టాలు మనల్ని వేటాడుతూ భయకంపితుల్ని చేస్తుంటాయి. దుఃఖ సంద్రంలో ముంచేత్తే మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తుంటాయి. దరిద్రం తాండవిస్తూ మనల్ని నిరాశవాదమనే ఊబిలో నెట్టేస్తుంటాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఒకసారి అమ్మ నామాన్ని స్మరించడం, అమ్మ గుణాల్ని కీర్తించడం, అమ్మ రూపాని దర్శించడం, వల్ల ఎనలేని కష్టాలు అంతులేని అవంతరాలు అంతరించి పోతాయని మన దుఃఖాలు, దరిద్రం భయం, పోయేందుకు దుర్గామాత దేవుని స్తుతించాలని దేవి మహత్యం సూచిస్తుంది. అని దేవాలయ కమిటీ సభ్యులు గుండా వెంకటస్వామి అన్నారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు, యువతి యువకులు, ఆటపాటలతో, బొడ్డెమ్మలతో, కోలాటాలతో, డ్యాన్సులతో గ్రామ ప్రజలను అలరించి ఎంతగానో ఆనందోత్సవంలో వందలాదిమంది గ్రామ ప్రజలు ఆనందోత్సవంలో గడిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి

అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ







**గద్వాల సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ప్రతి గ్రామంలో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన కనీసం ఒక్కొక్క కార్యకర్తకైనా అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ భవనాలు,ఆస్తులపై రాజకీయ ప్రచారాలకు సంబంధించి ఎలాంటి రాతలు రాయకూడదని, పోస్టర్లు అతికించరాదన్నారు. ప్రైవేట్ భవనాలపై సైతం ఏమైనా పోస్టర్లు అతికిస్తే సంబంధిత యజమానుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి సందేహాలున్న సంబంధిత అధికారులను అడిగితే తెలియజేస్తా రన్నారు. ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అభ్యర్థులు సహకరించేలా ఆయా పార్టీల నేతలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు,డిపిఓ నాగేంద్రం, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుర్గ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**దేవరకద్ర సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్థానిక శివాలయంలో నిర్వహించిన అమ్మవారిని అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు. అనంతరము బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అవతారంలో వాసవి మాత

**దేవరకద్ర సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో



స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అయిన మంగళవారం వాసవి వాసవి మాత దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అవతారంలో అమ్మవారు

– అన్నదానం ఏర్పాటుచేసిన జితేందర్ దంపతులు

– ఆకట్టుకున్న మహిళల బొడ్డెమ్మలు



**అడ్డాకుల. సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవిహౌఅవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక శిరిడి, శివాంజనేయ స్వామి దేవాలయంలో అమ్మవారి విగ్రహానికి దుర్గామాత మాలధారణ వేసిన భక్తుల ఆధ్వర్యంలో పూజారి రాజేశ్వర స్వామి ప్రత్యేక పూజలు చేశారు. బాలాజీ జితేందర్ జువెల్లరీ షాపు యజమాని జితేందర్ దంపతులు భక్తులకు, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.హౌ అమ్మవారిని కొత్త చీరలు, పూలతో అలంకరించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేశారు. మహిళలు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమార్చనహౌకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము మహిమలు బతుకమ్మ ఆటలు ఆడి బొడ్డెమ్మలు చేశారు.హౌ ఈ కార్యక్రమంలో దుర్గామాత మాలధారణ భక్తులు, ఉత్సాహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి అలంకారంలో వాసవి మాత

**మల్దకల్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 9వ,రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



దేవాలయంలో మంగళవారం అమ్మవారిని శ్రీ దుర్గా దేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ రవి చైతన్య ప్రద్యుమ్నలు విశేష పూజలు, హొమాలు నిర్వహించి పూర్ణాంహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన, మంగళ హారతులు చేశారు. మంగళవారం పూజా దాతలు నరహరి సూరిబాబు అండ్ సన్స,బిల్లు కంటి అమర్నాథ్ అండ్ సన్స్ గనేకల్ రామకృష్ణ అండ్ సన్స్ గట్టు డాక్టర్ గుప్తా,డాక్టర్ నరహరి రామాంజనేయులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తీశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపో ర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవ రాత్రులలో భాగంగా అమ్మ వారిని మంగళవారం శ్రీ దుర్గాదేవిగా అలంకరించి అర్చించడం జరిగింది. దుర్గ తులను పోగొట్టే మాతగా దుర్గాదేవిని పూజిస్తారు. లోకకంతకుడు దుష్ట రాక్షసు డైన మహిసాసురుడిని వధించి దుర్గాదేవిగా ఇంద్ర కీలాద్రిపై అమ్మవారు ఆవిర్భవించింది. ఈ అమ్మ వారిని అర్చించిన వారికి దుర్గతులు ఉండవని సద్గతులు కలుగుతాయని పెద్దల మాట. నేటి మహా అన్నప్రసాద దాతలుగా కళ్యాణి డెవలపర్స్,ఆర్కే గోలి సోడా పైడిమల్ల సునీల్ కుమార్ గౌడ్ సౌజన్యంతో మహా అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, నగరపు రమేష్,గుండెబోయి న రమేష్,కొత్త సురేందర్, గట్ల శ్రీనివాస్ రెడ్డి,పగడాల ఓం ప్రకాష్,అన్నెపురెడ్డి ప్రమోద్ రెడ్డి,బాణాల రాజు కుమార్,ఓజ్జల కుమార్, దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి,దేవి రెడ్డి ఇంద్రసేనారెడ్డి, ఎల్కతుర్తి శివరాం,బండి రవీందర్,గట్ల సత్యనారాయణ రెడ్డి,చింతలపూడి చిన్న కొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాకీ కార్డు విడుదల



**చిట్యాల, (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30 :** కాంగ్రెస్ లోని లోపాలను గుర్తించి బిఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డును భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి విడుదల చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో విజయకేతనాన్ని బిఆర్ఎస్ పార్టీ ఎగరవేస్తుందన్నారు తిరిగి ప్రజలు కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను ప్రజలు మర్చిపోయరన్న భ్రమలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ బాకీ కార్డు లోని వివరాలను ఇంటింటికి వివరించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మండల ప్రధాన కార్యదర్శులు ఏరుగొండ రాజేందర్ గౌడ్ మడికొండ రవీందర్రావు పార్టీ యూత్ మండల అధ్యక్షుడు తవటం నవీన్ నాయకుల పుట్టపాక మహేందర్ కట్టెకోల్ల రాజు జంబల తిరుపతి హరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డుతో కార్పొరేట్ స్థాయి వైద్యం



**చిట్యాల(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30 :** తెల్ల రేషన్ కార్డుతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తుందని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జిల్లా టీం లీడర్ యామంకి అనిల్ అన్నారు. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన డ్యూటీ డాక్టర్ క్రాంతితో కలిసి హాస్పిటల్లోని ఆరోగ్యశ్రీ వార్డును సందర్శిం చారు. పేదలకు వైద్య సేవలు అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య సాయ మొత్తాన్ని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు దారిద్ర రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు ఈ పథకం ఒక వరంగా మారిందని ఈ పథకం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రభుత్వ అలాగే ప్రైవేట్ హాస్పిటల్లో ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. ఆయన వెంట ఆరోగ్య మిత్రులు గుర్రపు రాజమౌళి స్వప్న దేవి ఉన్నారు.

## 49వ ఆవిర్భవ ఉత్సవాలు



**చిట్యాల(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30 :** మండలంలోని చల్లగరిగ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నోముల శివశంకర్ దూడపాక రాజు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జంపయ్య నరసింహారావు కర్ణాకర్ సురేందర్ శ్రావణ్ నరేష్ లక్ష్మణ్, నవీన్ లక్ష్మణ్ సిద్దు నవీన్ రాకేష్ రాజు బుచ్చిరెడ్డి ఆనంద్ శ్రావణ్ ప్రవీణ్ శ్రీనివాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి విరాళం



**చిట్యాల(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30 :** మండలంలోని ఎలైట్ రామయ్య పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి కొత్తూరు విజేందర్ రెడ్డి విరాళంగా లక్ష 16 వేల రూపాయలను కమిటీ మెంబర్లకు అంద జేశారు ఈ కార్యక్రమంలో కనుకుల శ్రీనివాస్ రెడ్డి మర్రి నరేష్ కుమార్ ఏలేటి సురేందర్ బాల వేణి శ్రీనివాస్ కనుకుల అర్జున్ కౌశిక్ రెడ్డి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ అడ్డం-నెక్కొండ ప్రజల మున్సిపాలిటీ కల భగ్నం..

**నిర్లక్ష్యపు నాయకత్వంపై పౌరుల నిరసన జ్వాలలు!**

**నెక్కొండ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీగా మారాలన్న నెక్కొండ ప్రజల సుదీర్ఘ కల ఎన్నికల కోడ్ కారణంగా అడ్డంకులను ఎదు ర్కొని చివరకు అడియాశగా మిగిలింది. నాయకుల ఆర్భాటపు హామీలు, ఆ తర్వాత చూపిన నిర్లక్ష్యం ఇప్పుడు స్థానిక ప్రజల్లో తీవ్ర నిరుత్సాహాన్ని, ఆగ్రహాన్ని నింపింది. ఈ మొత్తం వ్యవహారం స్థానిక రాజకీయ నాయకుల తీవ్ర వైఫల్యాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది. మున్సిపాలిటీ ప్రకటన ఆలస్యం కావడానికి, తుది నిర్ణయాలలో నెక్కొండ పేరు లేకపోవడానికి, ఎన్నికల కోడ్ రావడం ఒక కారణంగా చెబుతున్న ప్పటికీ, కోడ్ రాకముందు నాయకులు చూపిన ఉదాసీనతే అసలు కారణమని ప్రజలు మండిపడు తున్నారు. సమయం ఉండగా కృషి చేయ కుండా, కేవలం ఆర్భాటం కోసం ప్రకటనలు చేసి, నిర్ణయం తీసుకో వాల్సిన కీలక దశలో చేతులెత్తేసిన తీరుపై స్థానిక రాజకీయ పక్షాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయాల కోసం వాడుకున్నారు: "కేవలం మా ఓట్లు, మద్దతు కోసమే నాయకులు పెద్ద ఎత్తున హడావుడి చేశారు. అభివృద్ధిని నిజంగా పట్టిం చుకోకుండా, ఎన్నికల కోడ్ సాకుగా చూపి తప్పించుకోవాలని చూస్తు న్నారు. ఇది మా పట్ల చేసిన నిర్లక్ష్యం, వంచన," అని గ్రామస్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మున్సిపాలిటీ హోదా దక్కకపోవడం వలన అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపులో తీవ్ర ఇబ్బందులు ఎదురవు తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. దీంతో నెక్కొండ ప్రజలు తమ భవిష్యత్తుపై నిరాశ, అభద్రతా భావంతో ఉన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నిర్లక్ష్యం చేసిన రాజకీయ నాయకులను, పక్షాలను రాబోయే రోజుల్లో తప్పక ప్రశ్నిస్తా మని, తగిన గుణపాఠం చెబుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.




## దుర్గమ్మ తల్లి దీవెనలతో గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలి



- బిఆర్ఎస్ జిల్లా నాయకులు,
- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారము దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం, రాయపర్తి, తిరుమలాయ పెల్లి, గన్నారం, కొండూరు, పెరిక వేడు, సూర్య తండ గ్రామలలో స్థానిక ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకుదుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు ఐత రామ్ చందర్, ఎండీ అక్బర్, ఐత కుమార్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి, పెద్దోగోని జీవన్, ఉబ్బని మధు, రమాకాంత్ స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గోద్రెజ్ ఆగ్రోవెట్ యొక్క 'మై గ్రేసియా, మై ప్రైడ్'

**- రైతులతో అనుబంధాన్ని పెంచుకుంటోంది - రైతులు 200 వరకు క్యాష్‌బ్యాక్ గెలుచుకునే అవకాశం**

**హన్మకొండ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) :** భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ-వ్యాపార సంస్థ గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ రైతుల శ్రేయస్సు కోసం కొత్తగా 'మై గ్రేసియా, మై ప్రైడ్' అనే దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యకరమైన నారుమొక్కల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు, సరైన సమయంలో గ్రేసియా కీటకనాశిని వాడడం వల్ల మిరప, టమాటా, వంకాయ, క్యాబేజీ వంటి పంటలలో తెగుళ్ల నియంత్రణలో దీర్ఘకాలిక ఫలితాలు లభిస్తాయని కంపెనీ ప్రకటించింది. ప్రచారంలో భాగంగా రైతులను ప్రోత్సహించేందుకు 'స్పిన్, విన్' పోటీ ప్రవేశపెట్టింది. మార్చి 2026 వరకు కొనసాగే ఈ పోటీ 10 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది. ఈ పోటీలో రైతులు ?200 వరకు క్యాష్‌బ్యాక్ గెలుచుకునే అవకాశం ఉంది.




ఈ సందర్భంగా గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె మాట్లాడుతూ. "గ్రేసియా రైతులకు సులభమైన, ప్రభావవంతమైన పరిష్కారం. కొరికి తినే పురుగులు, తామర పురుగులపై దీని వేగవంతమైన నియంత్రణ, రైతులకు తక్కువ ఖర్చుతో గరిష్ట లాభం ఇస్తుంది.

రైతులు గ్రేసియా ప్యాక్‌పై ఉన్న క్యూర్ కోడ్‌ను స్కాన్ చేసి ఉత్పత్తి ప్రామాణికతను ధృవీకరించి, క్యాష్‌బ్యాక్ గెలుచుకోవాలి" అని తెలిపారు. రైతులు తమ మొబైల్ నంబర్‌ను ఓటీపీ ద్వారా ధృవీకరించి, రాష్ట్రం-జిల్లా-పంట వివరాలు నమోదు చేసి వర్చువల్ బాటిల్ స్పిన్ చేయడం ద్వారా క్యాష్‌బ్యాక్ గెలుచుకోవచ్చు. గెలిచిన మొత్తాన్ని నేరుగా బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్ ద్వారా పొందవచ్చు.

రాజస్థాన్‌లోని జలోర్ జిల్లా, సాయిలా తహసీల్ రైతు హనుమాన్ చౌదరి మాట్లాడుతూ, నా పంటను రక్షించడానికి 200 లీటర్ల నీటిలో 160 మిల్లీలీటర్ల గ్రేసియాను వాడాను. ఇది నా పంటలను తామర పురుగుల నుండి రక్షించడమే కాకుండా, నేను క్యాష్‌బ్యాక్ కూడా గెలిచాను" అని ఆనందం వ్యక్తం చేశారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ రైతులకు ప్రామాణిక ఉత్పత్తుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ, వ్యవసాయ కుటుంబాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## భద్రమ్మ, బతుకమ్మ, భద్రేశ్వరి, భద్రకాళి పేర్లతో విశేషంగా ఆరాధన





**హన్మకొండ 30 సెప్టెంబర్ ప్రజాజ్యోతి :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్య హ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని దుర్గగా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంగళవారం భద్రకాళీ జన్మోత్సవం. కృష్ణాష్టమి వలెనే ఈ రోజు రాత్రి కూడా అమ్మవారికి విశేష అభిషేక అర్చనా దులు, జపహోమలు జరుపుతున్నారు. దేవీ భాగవతంలో తృతీయ స్కం ధంలో 27వ అధ్యాయం 9వ శ్లోకం అనుసరించి పురాష్ట్రమ్యామ్ భద్రకాళీ దక్షయజ్ఞ వినాశినీ ప్రాదుర్భుతా మహా ఘోరా యోగినీ కోటి బిస్సహా దీని అర్థం దుర్గాష్టామి అనబడే మహాష్టమి రోజున దుర్గ కోటి యోగిని గణము లతో భద్రకాళీగా ప్రదుర్భావమ్ చెందిన రోజు ఈ మహాష్టమి. యావద్భారత దేశంలోనే కాదు ప్రపంచంలో ఏ దేశంలో ఎక్కడైనా దేవీ నవరాత్రా వ్రతం చేసే సకల జనులు శాస్త్ర వచనం మేరకు ఈ రోజు అందరూ అమ్మవారిని భద్రకాళిగానే పూజిస్తారు. భద్రకాళీ విశ్వమంతా వ్యాపించి వున్నాభూమండలం మీధ కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోనే వరంగల్ మహానగరంలో దుర్గాష్టామినాడు కోటి యోగినీ గణములతో అవతరించడం వల్ల ఈ వరంగల్ మహానగరం ఒక పవిత్రతను సంతరింపచేసుకున్నది. అందుకే ఈ రోజు స్త్రీలందరూ అమ్మ వారికి చద్దులు చేసి నివేదించడంలోని నేపథ్యం. ఇదే చద్దుల బతుకమ్మ పండుగ అయింది. ఈ బతుకమ్మ పండుగ కేవలం తెలంగాణాలో మాత్రమే ఎందుకు ఉందంటే తెలంగాణలో స్వయం వ్యక్తమైన దేవాలయం భద్రకాళీ దేవాలయం కావున ఆ విశ్వ వ్యాప్తమైనా జగన్మాత దుర్గాష్టామినాడు ఈ భూమండలం మీద కోటి యోగిని గణములతో భద్రకాళీగా అవతరించిన ప్రదేశం తెలంగాణలోని నాటి ఏకశిలా నగరం నేటి వరంగల్ మహానగరం అయినందున భద్రమ్మ, బతుకమ్మ, భద్రేశ్వరి, భద్రకాళి పేర్లతో విశేషంగా తెలంగాణ మొత్తం ఆరాదింప బడుతుంది. కాకతీయుల కాలం నుండి కూడా ఈ బతుకమ్మ స్త్రీలు చేసే దుర్గారాధన మనకు చరిత్ర చెబుతుంది. కాబట్టి దుర్గాష్టామినాడు లక్షలాది స్త్రీలు ఆబాల గోపాలం బతుకమ్మకు చద్దులు చేస్తారు. బతుకమ్మ భద్రమ్మ వేరే కాదు ఒక్కటే. ఈ రోజు వేలాది మంది స్త్రీలు దేవాలయ ప్రాంగణంలో బతుకమ్మ ఆడారు.

మంగళవారం ఉదయం అమ్మవారికి విమానక సేవ, సాయంకాలం సర్వభూపాల సేవలు జరిపారు. అమ్మవారిని మేన ఎక్కించి అట్టి మీనాను బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మోస్తూ అమ్మవారిని సేవిస్తూ ఉంటారు తద్వారా ఇట్టి సేవను దర్శించడం వల్ల సత్సంతానం అధికారం విద్య తెలివితేటలు సమకూరుతాయి సర్వభూపాల వాహన సేవలో అమ్మవారిని వేంచేపు చేసి అష్టదిక్పాలకులు మోస్తూ అమ్మవారిని సేవిస్తారు. ఈ సేవను దర్శించడం వల్ల సర్వతోముఖవిజయ ప్రాప్తి కలుగుతుందని ఆలయప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు.

అమ్మవారి విశేష అలంకరణకు గండ్ర భూపాల్ రెడ్డి రూపా దంపతులు గండ్ర అభిలాష్ రెడ్డి దివ్య దంపతులు గండ్ర సాయి కృష్ణారెడ్డి భావనాంజలి దంపతులు, భారతి విద్యా సంస్థల అదినేతలు ఇరుకుళ్ళ సంజయ్ కుమార్-జయశ్రీ దంపతులు డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ డాక్టర్ లలితా దేవి దంపతులు కాపర్తి వీర వెంకటయ్య బాలకృష్ణ వేణి దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. పూజనంతరం ఉభయ దాతలకు ఆలయ ఈ.ఓ రామల సునీత శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ కె ఎన్ సంధ్యారాణి తదితరులు ఉన్నారు ఆలయానికి విచ్చేసిన డిప్యూటీ కమిషనర్ కు ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి ప్రసాదములు అందజేశారు అనంతరం డిప్యూటీ కమిషనర్ నవరాత్రుల ఏర్పాట్లను పరిశీలించారు. సాయంకాలం దేవాలయ ప్రాంగణంలో అనేకమంది మహిళలు బతుకమ్మను ఆడారు. భద్రకాళి దేవస్థానం, వరంగల్ రామల సునీత కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్.

## ఎన్నికల కోడ్ అమలుతో గ్రామాల్లో నెలకొన్న రాజకీయ సందడి

- గ్రామాలలో ఎక్కడి కక్కడే తొలగిస్తున్న ఫ్లెక్సీలు, బ్యానర్లు
- వాల్ రైటింగ్స్ ను సున్నాలు వేసి తొలగిస్తున్న రెవెన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది



**రాయపర్తి సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో రాజకీయ వేడి సంతరించుకుంది. గత కొంతకాలంగా ఎన్నికల్లో తామే గెలుస్తామని, తమకు రిజర్వేషన్ వస్తుందని ఆశించిన ఆశావహులకు టికెట్లు దక్కక కొందరు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. ఇదిలా ఉండగా కోడు అమలు అయి మూడురోజులుగడుస్తుండడంతో గ్రామపంచాయతీల, రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో ఉన్న పోస్టర్లను తీసి వేస్తున్నారు ఎన్నికల నినాదాలు రాసి ఉన్న గోడలపై ఉన్న నినాదాలకు సున్నం వేస్తున్నారు. ఏ పార్టీ నాయకులు ఆ పార్టీ వాళ్లతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు, తామే గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలలో గెలవడానికి అంచనాలు వేసుకుంటున్నారు. ఎవరికి వారే తమ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసుకుంటున్నారు. కొంతమంది ఎన్నికలు జరుగుతాయో లేదో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా అయోమయానికి గురైన ప్రజలు షెడ్యూల్ రావడంతో ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. దీంతో మండలంలోని 40 గ్రామాలలో ఎక్కడ చూసినా రాజకీయ వేడి సంతరించుకుంటున్నది అనడంలో సందేహం లేదు.

## సిద్ధ ధాత్రి అలంకరణలో దుర్గామాత



**ఆత్మకూరు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాలస్వామి భజన మండలి ఆధ్వర్యంలో దుర్గ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం దుర్గామాతను సిద్ధ ధాత్రి అవతారంలో అలంకరించారు. అలాగే అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి భక్తుల చేత కుంకుమ పూజ చేయించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.


## ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

**ప్రజాప్రతినిధులను కోరిన యంపీడీఓ**



**పరకాల, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించడానికి నిన్న నోటిఫికేషన్ షెడ్యూల్ జారీ చేసి వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో పరకాల మండల పరిధిలోని ప్రజా ప్రతిని ధులు సహకరించాలని పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన 24 గంటల లోపు ప్రభుత్వ కార్యాలయాలలో ఎలాంటి ప్రజా ప్రతినిధుల పోటోలు కానీ రాజకీయ రాతలు కానీ తుడిచి వేయాలని అలాగే 48 గంటల లోపు పబ్లిక్ స్థలాలలో 72 గంటల లోపు ప్రైవేటు ప్రాపర్టీలలో తొలగించాలని మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

## స్థానిక ఎన్నికలపై ఈటెల సంచలన వ్యాఖ్యలు



**కమలాపూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** సర్పంచ్ అభ్యర్థులు డబ్బులు ఖర్చు పెట్టకండి.. ఈ ఎన్నికలు ఇప్పుడే జరగకపోవచ్చు. తొందరపడి దసరాకు దావత్‌లు ఇవ్వకండి అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ సూచించారు. లీగల్‌గా చెల్లుబాటు కాని ఎన్నికలతో జాగ్రత్తగా ఉండాలి. ఇది రాజ్యాంగబద్ధం కాదని కోర్టు కొట్టేస్తే పరిస్థితి ఏంటి? మహారాష్ట్ర తరహాలో ఎన్నికలు చెల్లుబాటు కాకపోతే ఏమవుతుంది? అని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో రేవంత్ సర్కారు డ్రామాలు ఆడుతోందని ఆయన విమర్శించారు. మహారాష్ట్రలో స్థానిక ఎన్నికలు జరిగిన తర్వాత హైకోర్టు ఎన్నికలను రద్దు చేసిందని, అప్పట్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చు పెట్టి తీవ్ర నష్టపోయారని గుర్తు చేశారు.

## ఘనంగా పెద్ద బతుకమ్మ సంబరాలు



**శాయంపేట సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం పెద్ద బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తంగేడు గునుగు పువ్వులు, బంతి పూలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు. బతుకమ్మ విగ్రహం వద్ద ఉయ్యాల ఉయ్యాలో అంటూ ఆటపాటలతో కోలాటాలతో మహిళలు కష్టసుఖాలు స్నేహ ప్రేమ బంధం ఆప్యాయతలు భక్తి భావం చరిత్ర పురాణాలు మేలవించాయి, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సందడి సద్దుల బతుకమ్మతో ముగిసాయి, తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో గ్రామాలలోని వీధులు పూలవనంల మారాయి, మహిళలు పురుషులు పిల్లలు నూతన వస్త్రాలను ధరించి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి మొదలైంది. కుల మతాలకు అతీతీయంగా జరుగుతున్న బతుకమ్మ పండుగ ఆత్మీయులకు అద్దం పట్టాయి, తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు భక్తి శ్రద్ధలతో దగ్గరలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.



## నూజివీడు సీడ్స్ వారి ఆద్య పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన

దేవరకొండ, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)
నేడుగొమ్ము మండల కేంద్రంలోని నీలకంఠం బలరాం పత్తి చేను లో నూజివీడు సీడ్స్ వారి ఆద్య (ఎన్పిఎస్ - 1134) అనే పత్తి రకం పై రైతు




క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి విచేసిన నూజివీడు సీడ్స్ రీజనల్ మేనేజర్ సి. రాములు మాట్లాడుతూ ఆద్య అనే పత్తి వంగడం అన్ని రకాల నేలలకు అనుకూలం, రసం పీల్చే పురుగులను తట్టుకొనే శక్తి కలిగి వుంటుంది. ఈ రకం పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను అనుకూలం, అలాగే గులాబి రంగు పురుగు ఉధృతి నుండీ తప్పించుకొని మొదటి కోత లోనే 70% పత్తి తీసుకోవడానికి అనుకూలం అలాగే అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. అధిక మొక్కల సాంద్రత పద్ధతికి కూడా అనుకూలంగా ఉంటుందని వివరించారు రెండవ పంట గా నూజివీడు సీడ్స్ విన్నర్ మొక్కజొన్న పంట వేసుకోవడం వలన అధిక లాభాలు వస్తాయి అన్నారు. టెర్రిటరీ మేనేజర్ సైదులు మాట్లాడుతూ ఆద్య యొక్క యు ఎస్ పి ల గురించి రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమానికి డీలర్స్ మరియు వివిధ గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సంతోషం వ్యక్తం చేసారు .నూజివీడు ప్రతినిధి మండల ఆఫీసర్ యాద రాము, తదితరులు పాల్గోన్నారు.

## వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

### కోదాడ పెన్షనర్స్ భవన్ లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో సెప్టెంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను మంగళవారం కోదాడ యూనిట్



అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య పాల్గొని విశ్రాంత ఉద్యోగులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనందంగా సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని వృద్ధాప్యంలో సమస్యలకు దూరంగా ఉంటూ సంతోషంగా గడపాలన్నారు. సంఘ భవనంలో ప్రతిరోజు జరిగే క్రీడా సాహిత్య సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని ఆనందకరంగా జీవించాలన్నారు. సభ్యులందరికీ సహకారంతో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, పొట్ట జగన్మోహన్ రావు, వీరబాబు, జానయ్య, యాజ్ దాని, భ్రమరాంబ, భూపాల్ రెడ్డి, హాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల నూతన ఎంపీడీవోగా చండీరాణి



గుండాల సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):
గుండాల మండలంకు నూతన ఎంపీడీవోగా టీ చండీరాణి బాధ్యతలు స్వీకరించారు గతంలో డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ గా పనిచేసినారు గుండాల్లో పనిచేసిన ఎంపీడీవో దేవేంద్రరావు అడ్డగూడూరు ఎంపీడీవో గా వెళ్లారు ఎలక్షన్ల కోడ్ అమలులో ఉన్నందున దానికి అనుగుణంగా ప్రజల సహకరించాలని అన్నారు.

## ఎన్నికల కోడ్ ఎఫెక్ట్..

### మండల కేంద్రంలో బ్యానర్లు తొలగింపు

గుండాల, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలో ఎలక్షన్ల కోడ్ అమల్లోకి రావడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి మునోహర్ సిబ్బందితో గ్రామంలో ఉన్న రాజకీయ నాయకుల బ్యానర్లను పార్టీ జెండాలను గోడమీద ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు ఈ సందర్భంగా గ్రామంలో ఎవరైనా ఎలాంటి బ్యానర్ పెట్టాలన్న ఎలక్షన్ అధికారుల అనుమతులు పొంది పెట్టుకోవాలని ఎలాంటి సభలు సమావేశాలు పెట్టిన పోలీసు అనుమతి తప్పనిసరిగా ఉండాలని అన్నారు.



## ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు**

**ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ
సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):
గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డిఈఓ బిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వ వద్దని ఆమె ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు, శాఖల ద్వారా నిర్వహించే ఇతర పనులను సైతం ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా నోడల్ అధికారుల వారిగా వారు చేయవలసిన విధులపై సన్నద్ధతను, కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి చెక్ లిస్ట్ ను రూపొందించుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించి అన్ని కేటగిరీలలో పూర్తి వివరాలతో డేటాను వెంటనే సమర్పించాలని, 20 శాతం ఉద్యోగులు రిజర్వులో ఉండేలా చూడాలని, పోలింగ్ పర్సనల్ కు సంబంధించిన అంశాలన్నీ ముందే చూసుకోవాలని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఏపిఓ లు అందరికీ శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల సామాగ్రి ని సామాగ్రి నోడల్ అధికారి ముందే తనిఖీ చేసుకోవాలని, నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పన, కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి వాటిపై సంబంధిత నోడల్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించేందుకు ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

మిర్యాలగూడ,
సెప్టెంబర్ 30,( ప్రజాజ్యోతి ):
స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి పై ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించేందుకు పట్టణం లోని స్థానిక ఎస్వీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ కరుణాకర్ లు బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించిన ఫామ్ - 25 ( బ్యాలెట్ పేపర్ అకౌంట్ ), పోలింగ్ అధికారి డైరీ, పోలింగ్ అధికారి డిక్లరేషన్ లను ఎలా పూర్తి చేయాలి, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునే విధానంపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారులు ఎంపీడీవో శేషగిరి శర్మ, తహసిల్దార్ సురేష్ కుమార్ లు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల ఎన్నికల సంఘం తీసుకువచ్చిన నియమావళి పై అవగాహన పెంచుకొని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మాస్టర్ శిక్షకులు అందించిన సూచనలు సలహాలు పాటిస్తూ ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎం ఈ ఓ బాలు నాయక్ తదితరులున్నారు.




## కోదాడ జెడ్పీటీసీ బరిలో కుక్కడపు నాగరాజ్ గౌడ్

కోదాడ టౌన్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో జెడ్పీటీసీ రేసులో



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుక్కడపు నాగరాజు గౌడ్ పేరు చర్చనీయాంశంగా మారింది. పార్టీ పట్ల మూడు దశాబ్దాలుగా నిబద్ధతతో కట్టుబడి ఉన్న ఆయనకు గౌడ్ కులస్థులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తున్నట్లు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. మొదటి నుంచే పదవులపై ఆశలు లేకుండా పార్టీలో కష్టపడుతూ వస్తున్న నాగరాజు, ముఖ్య పాత్ర పోషించారు. సర్దార్ సర్వాయి పాపన్న సేన జిల్లా నెంబర్ గా వ్యవహరించిన ఆయనకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. గుడిబండ గ్రామంలో విద్యార్థుల కోసమేగా సేవా కార్యక్రమాలు నిర్వహించి పద్మావతి అమ్మ ఆశీస్సులతో ముందుకు వెళుతున్నట్లు అని తెలిపారు సుట్టు ప్రజలకు దగ్గరైన వ్యక్తిగా పేరుపొందారు. అందువల్ల పార్టీ తరపున టికెట్ ఇస్తే స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

## దుర్గమాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

### రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):
జగన్మాత దుర్గామాత ఆశీస్సులు



ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని డి మార్ట్ సమీపంలోని శ్రీనివాస కాలనీలో సూర్యసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన అమ్మ వారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు నియమనిష్ఠలతో జరుపుకునే దేవీ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ



చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫారుఖ్, మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, బూర రాములు,మురళీ, మహేష్, రాజేష్,సందీప్, నాగేశ్వరరావు,పృథ్వీ, నాగయ్య, సతీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

కోదాడ టౌన్,సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, నయా నగర్, జ్యోతి అపార్ట్మెంట్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉ




త్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. దంపతులు పీటలపై కూర్చొని చండీ హోమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ దుర్గ దేవి రూపంలో దర్శనం



ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, నయా నగర్ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ఎస్బిఐ ఉద్యోగులు

గుండాల సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎస్బిఐ మేనేజర్ సుద్దాల స్వానీత ఆదేశాల మేరకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందిస్తున్నామని అందులో భాగంగానే భారతీయ స్టేట్ బ్యాంక్ ఆదేశాల మేరకు మండలంలోని కొన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక బ్యాంక్ సిబ్బంది నవీన్ గంగాధర్ రాజమల్లు గిరిబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్

ఆలేరు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):
మేరా యువ భారత్, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ 2025 కార్యక్రమంలో భాగంగా ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు పూల నాగయ్య పలు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం



మాజీ నాయకుడు, గౌరవ అధ్యక్షుడు మంద సోమరాజు, తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఎస్ టి ఓ పరిగెల రాములు, పూల చంద్రకుమార్, కమాండర్ రాహుల్ తేజ, వంశీ, ఈశ్వర్, రవి కిరణ్, యాదగిరి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బృహత్కర కార్యక్రమంతో మెరుగైన వైద్య సేవలు

- స్వస్తినారి స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో వైద్య శిబిరాలు
- బతుకమ్మ పండుగ రోజు సైతం వైద్య శిబిరాల నిర్వహణ




**భిక్కనూరు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం వైద్యాధికారి యమిమా ఆధ్వర్యంలో రామేశ్వర్ పల్లి, ఇస్సన్నపల్లి,కాచాపూర్, ఉప కేంద్రాలలో స్వస్తినారీ స్వశక్తి పరివర్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు సోమవారం రోజు గ్రామాలలో బతుకమ్మ పండుగ జరిగినప్పటికీ కూడా వైద్య శిబిరాలను నిర్వహించాల్సిందిగా సిబ్బందిని వైద్యాధికారి యమీమా ఆదేశించారు. పండుగ రోజు కూడా వైద్య సిబ్బంది వైద్య సేవలను అందిస్తూ, వారి ప్రత్యేకతను చాటుకున్నారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ సోమవారం ప్రజావాణి కి హాజరై కూడా అన్ని ఉప కేంద్రాల లో వైద్యశిబిరాల పర్యవేక్షించాడు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అమిత, పూజ ,ప్రశాంత్ ఏఎన్ఎంలు మాధవి, శ్యామల, యశోద ,ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సేవయే నాది..ప్రతిఫలం భగవంతునిది..

మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటానని, సేవయేనాది ప్రతి ఫలం ఆ భగవంతునిదని బీర్కూర్ మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ అన్నారు. బీర్కూరు మండలం తిమ్మాపూర్ నుంచి మల్లాపూర్, మల్లాపూర్ నుంచి బైరాపూర్, బైరాపూర్ నుంచి బస్వాపూర్ వరకు నాలుగు కిలోమీటర్లు పెరిగిన ముళ్లపొదలను ఆయన సొంత ఖర్చుతో ట్రాక్టర్ ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా తొలగించారు. ఈ దారి వెంబడి విపరీతంగా ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొన్నాళ్లుగా అధికారులు, స్థానిక నాయకులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రయాణికుల కోరిక మేరకు స్వయంగా సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ద్రోణవల్లి సతీష్ పేర్కొన్నారు. సేవ చేయడం అనేది నాకు నా తల్లిదండ్రుల నుండి నేర్చుకున్నానని పదవిలో ఉన్న లేకున్నా..పార్టీలకు అతీతంగా బీర్కూరు మండలంలోని తనను నమ్ముకున్న ప్రజలకు అందుబాటులో ఉండి స్వచ్ఛందంగా సేవ చేస్తానని తెలిపారు.

## దుర్గ భవాని అమ్మవారి ఆలయంలో మహాన్నాదానం: గాజుల రాజేశ్వర్



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణంలోని దుర్గ భవాని ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలతో భక్తులు భవానీ అమ్మవారిని దర్శించుకొని,తమ కోరికలు తీర్చాలని ప్రార్థనలు చేశారు.ఉత్సవాల్లో భాగంగా బాన్సువాడ మండలం కొయ్య గుట్టకు చెందిన శ్రీ రాజరాజేశ్వరి మోటార్స్ యాజమాన్యం గాజుల రాజేశ్వర్, గాజుల అనూష దంపతులు భక్తి భావంతో ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణ చేపట్టి, అందరి ప్రశంసలుఅందుకున్నారు. అమ్మవారి కృపతో అందరి ఇళ్లలో శాంతి, సంపదలు చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,సిబ్బం ది, స్థానిక భక్తులు, మహిళా మండళ్లు ఉత్సవాల ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు. దుర్గ భవాని అమ్మవారి ఆలయ ప్రాంగ ణం భక్తి మయంగా మారి, 'జై భవానీ', 'అమ్మవారి శరణం' నినాదాలతో మార్మోగింది.

## దుర్గా భవాని ఆధ్వర్యంలో మహా చండీ యాగం: మాదప్ప గురుస్వామి



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ కామప్ప చౌరస్తా శ్రీ దుర్గా భవాని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు. మంగళవారం ఘనంగా నిర్వహించారు దుర్గాష్టమి సందర్భంగా మహా చండి యాగం, మహిషసురా వర్ధన, అఖండ హారతి, శ్రీ ఖండ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు, అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. మహర్నవమి సందర్బంగా బుధవారం వాహన పూజలు, గురువారం దశమి అమ్మవారి శోభయాత్ర ఉ ఒంటుందని కమిటీ నిర్వాహకులు మాధప్ప గురుస్వామి తెలిపారు, ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయములో ప్రత్యేక పూజలు!





**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదొవ రోజు శ్రీ దుర్గా దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, పుష్ప దంపతులు,ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి పోచారం ప్రేమల దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి సతీమణి శ్రీమతి పోచారం సోనిరెడ్డి ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొలమ్మ కోలో బతుకమ్మ కోలో పాట ఆవిష్కరణ




**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రనికి చెందిన కొత్తపల్లి సాగర్ పాట రచయిత,ఉప్లూర్ గ్రామానికి చెందిన సుంకరి విజయ్ ఉప్లూర్ నిర్మించిన పాటను మంగళవారం రోజున ఐకేపీ కార్యాలయంలో ఘనంగా పాట ,పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి, మండల విద్యాధికారి ఆంద్రయ్య,ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్ చేతుల మీదుగా పాటను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ పండుగ,బతుకమ్మ పండుగ ప్రజల జీవన విధానం లో భాగమైన మమైకమైన పండుగ ప్రకృతి ని ఆడపడుచులను ఆరాధించే పండుగ ,అలాంటి పండుగ పై పాటను రచించి నిర్మించిన రచయిత సింగర్ సాగర్ నిర్మాత విజయ్ కి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు ,పాటలో సాహిత్యం, మేకింగ్ అద్భుతంగా ఉంది అని ఈ పాట ఖచ్చితంగా విజయవంతం అవుతుంది అని తెలిపారు.అందరూ కూడా సబ్స్క్రయిబ్ చేసుకొని పాటను కళాకారులను ప్రోత్సహించాలని కోరారు వీరు రానున్న రోజుల్లో ఇంకా మంచి సమాజానికి ఉపయోగపడే పాటలు తీసుకురావాలి అని కోరారు,,ఈ సందర్భంగా ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ను ఎత్తుకొని ఈ పాటకు నృత్యం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంద్రయ్య ,ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్,సీసీ రవి ,భాగ్య, మహిళలు పాల్గొన్నారు,

## మోర్తాడ్‌లో ఘనంగా రామానంద్ చటార్జి వర్ధంతి

**మోర్తాడ్ సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద డిఎస్ఎస్ ఆధ్వర్యంలో భారతీయ



జర్నలిజం పితామహుడు రామానంద చటర్జీ 82వ వర్ధంతి మంగళ వారం మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతి జర్నలిస్టు మహా పురుషున్ని ఆదర్శంగా తీసుకోవలని సమాజంలో జర్నలిజం మీద ప్రతి ఒక్కరూ అవ గాహన చేసుకోవాలని వాడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ మండలం అధ్యక్షులు ఎంరాజారాం ఉపాధ్యక్షులు బి సాగర్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**మోర్తాడ్ సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలంలోని దొన్కల్ గ్రామంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంజూరైన కుటుంబాలకు పంపిణీ చేశారు చెక్కులను రావడానికి సహకరించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యకులు గడ్డం అనిల్ యూత్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకులు బాస మల్లికార్జున్ జిన్న అరుణ్ చింతకింది రవి బొట్టు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా అమర విఠల్ గౌడ్



**ఎడపల్లి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** ఏడపల్లి మండలం తానకలాన్ గ్రామానికి చెందిన అమర విఠల్ గౌడ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు ఈ మేరకు నియామక ఉత్తర్వులు అందజేశారు. సంఘం పటిష్టతకు పని చేయాలని, బహుజనుల సమస్యలపై పోరాడాలని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని బీసీలను ఐక్యం చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చి సంఘం యొక్క పటిష్టతను పెంచుతానని అలాగే అందరికీ అందుబాటులో ఉంటూ బహుజనుల సమస్యలను పరిష్కరించే విధంగా పోరాడుతానాని అన్నారు. తనను నమ్మి జాతీయ బిసి సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించినందుకు సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అమర విట్టల్ గౌడ్ కు సంఘం ఉమ్మడి జిల్లా ఇంఛార్జి పోతంకర్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ ఠాకూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళి, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. రేవంత్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ శ్యామ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవాతే ప్రతాప్, సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, శివకుమార్ ముదిరాజ్, కార్యదర్శులు పాకసురేష్, చింతకాయల రాజు, సుభాష్ పద్మ, అధికార ప్రతినిధి ఆమంది ప్రవీణ్ కుమార్, బీసీ మహిళ సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షురాలుస్వప్న, ప్రధాన కార్యదర్శి సరిత, సీనియర్ నాయకులు మొండి అశోక్, ఆలె శ్యామ్ కుమార్, శివ, కృష్ణ మోహన్ శుభాకాంక్షలు తెలిపారు.

# కలసికట్టుగా పనిచేద్దాం

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భేష జాలం కు పోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండాను ఎగరవేద్దామని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. మండలంలోని మద్దికుంటలో కాంగ్రెస్ శ్రేణులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అందరం పోటీ చేయ కాకుండా, ప్రత్యర్థి పై గెలిచే వ్యక్తుల లను ఎంచుకొని,గెలిచే అభ్యర్థి గెలుపుకు కృషి చేద్దామని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, బండి ప్రవీణ్, పెంద్యాల నర్సారెడ్డి, దుంపల బాలరాజు, గజ్జల చిన్నరాజు, రేకులపల్లి కిష్టారెడ్డి, కామిల్ల నరేందర్, బండి రవి, దుంపల ప్రేమ్, శ్రీకాంత్, తోటలింగం, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హాసకొత్తూరులో చెక్కుల పంపిణి



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం హాసకోతుర్ గ్రామంలో ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి సునీల్ రెడ్డీ ద్వారా మంజూరు ఐన చెక్కు లను పంపిణీ చేశారు. కుమ్మరి చిన్న సాయన్న 44000 కేలవత్ జ్యోతి 27000 లత 16000 నలిమెల పద్మ 60000 నాయిని పూర్ణిమ 8000 రేగు రీ లక్ష్మీ రాజం 15000 మంజూరు ఇప్పించిన సునీల్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి వేణు గోపాల్ యాదవ్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్ గ్రామ శాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు మనోహర్ ఎడ్ల శ్రీకాంత్ మోహన్ నాయక్ మోదీని శ్రీధర్ దశ రాజేశ్వర్ గంగాధర్ పురుషోత్తం ధర్మయ్య రాజారాం గోపిడి రాజేశ్వర్ వేముల రవి మరియు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## రెడ్డి సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక



**ఎడపల్లి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైయివేటు ఫంక్షన్ హాల్ లో మంగళవారం రాజా బహదూర్ వెంకట్రామ రెడ్డి సొసైటీ బోధన్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడుగా జనగం మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాల్ద భాస్కర్ రెడ్డి, కోశాధికారి గాంధారి అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గురుజల మహేందర్ రెడ్డి, చెల్లెడి చిన్నారెడ్డి, అభంగపట్నం నాగేశ్వర్ రెడ్డి, కార్యదర్శిలుగా గాంధారి సురేష్ రెడ్డి, మదిరెడ్డి గోవింద్ రెడ్డి,పబ్లిసిటీ సెక్రటరీ తుట్కూర రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జిన్న రాజారెడ్డి, ముఖ్య సలహాదారులుగా పోల మల్కా రెడ్డి, పాల్ద రాజారెడ్డి, హుండీ నాగేందర్ రెడ్డి, తులసి గారి నరేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రెడ్డిలను ఐక్యం చేసి అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి రెడ్డి సంఘం సంక్షేమం కోసం పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గామాత సన్నిధిలో మహా అన్నదానం

- పూజలు నిర్వహించిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి




**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 30** ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలో ఆదివారం శరన్నవరాత్రులను పురస్కరించుకొని దుర్గామాత వద్ద అన్న సత్రం నిర్వహించారు. అన్న సత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి హాజరై దుర్గ మాత కు పూజలు నిర్వహించారు అనంతరం తిర్మాన్ పల్లి గ్రామస్తులు ఇమ్మడి గోపిని శాలువతో సన్మానించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గా మాత దేవిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.మహా అన్నదాన సత్రాన్ని విజయవంతం చేసిన భక్తులకు వివిధ గ్రామల ప్రజలకు,స్వాములకు దుర్గామాత కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమ్మడి గోపి, దర్పపు గంగాధర్, పుట్నాల శ్రీను, గొల్ల శీను, అమ్మవారి మాల వేసుకున్న స్వాములు, గౌరారం గ్రామ మాజీ సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి,,గ్రామ ప్రజలు,భక్తులు,అమ్మవారి మాల భక్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయపోల్ మండల కేంద్రంలో
# కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

- మంగళవారం దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు
- గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ
- బతుకమ్మ దసరా సంబరాలకు పల్లెల్లో సందడి




**రాయపోల్ సెప్టెంబర్,30 ప్రజా జ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రాయపోల్ మండల వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. దేవి మాల ధరించిన స్వాములు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక చింతనలో పూజలు చేస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం వేళలో దంపతులకు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేధ బ్రాహ్మణ పండితుల మంత్రోచనల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కాగా రాయపోల్ మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత మంగళవారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటు బతుకమ్మ. ఇటు దసరా ఉత్సవాలు రావడంతో గ్రామాల్లో వారి వారి బంధువులు రావడంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ గ్రామాల్లో పండుగ సంబురాలు కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు గ్రామాల్లోకి రావడంతో పల్లెలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కాగా మండల వ్యాప్తంగాదసరా దేవినవరాత్రి ఉత్సవాలతో పాటు బతుకమ్మ దసరాఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పోటీకి సర్వసిద్ధం

◆ షేక్ రబ్బాని ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పోటీ చేస్తుందని పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని అన్నారు. ఝరాసంగం మండల పరిధిలోని పలు గ్రామలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఒకటి, రెండు హామీలను అమలు చేసిన అవి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన అన్నారు. స్థానిక సమస్యలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగానే ఉన్నామని దేశ లౌకిక విధానం, కి బిజెపి రూపంలో ప్రమాదం పొంచి ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులకు సరిపడ యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ముస్లిం లను దళితులను క్రిస్టియన్లను వెనుకబడిన కులాలను అణచివేయాలని దొరల పరిపాలన తరిమి కొట్టాలని మనఅభ్యర్థులను గెలిపించు కొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పోరాటం వల్ల చేసి మన హక్కులను తీసుకోవాలన్నారు చెప్పులు మోసే చేతులు కట్టుకునే దినాలు పోయాయన్నారు. ఏఐఎంఐఎం పార్టీ తరపున ఝరాసంగం మండల తరపు నుండి జెడ్పిటిసి అభ్యర్థి కచ్చితంగా పోటీకి ఖాయ మని అభ్యర్థి సిద్ధంగా ఉన్నారన్నారు. మండలం లోని వార్డ్ మెంబర్ తో సహా ఎంపీటీసీలు రిజర్వేషన్లు పలుకు బడిన నాయకులు తారు మారు చేశారన్నారు. ఎందు కంటే అభ్యర్థు లను ఎదిరించే శక్తి లేక ఈ పని చేశారన్నారు. ఎంఐఎం నుండి మండలంలో నిలబడే వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలం నుంచి ముగ్గురు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని వారిలో ఒక అభ్యర్థిని జడ్పిటిసి డిసైడ్ చేసి పోటికి సిద్ధ మవుతామని అన్నారు. మండలంలో ఒక జడ్పిటిసి నాలుగు ఎంపీటీసీలకు పోటికి సిద్ధ మన్నారు. మండలంలోని రిజర్వేషన్లను తారు మారు చేసి ముస్లింలను ప్రధాన్యం లేకుండా చేశారని ఆరోపించారు. ఎందుకంటే మనకు అన్యాయం చేసిన నాయకులు గుర్తించి ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి మరోసారి చెయ్యకుండా ముస్లింలు క్రిస్టియన్స్ దళితులు అందరూ కలిసి గుణ పాఠం చెప్పాలన్నారు. ఈ యొక్క స్థానిక సంస్థ ఎన్నికల్లో "జై భీమ్" " జై మీమ్" నినాదంతో సర్వసిద్ధం అని అన్నారు.

# ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం



**చిన్నకోడూరు సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో చంద్లాపూర్ గ్రామంలో మంగళవారం విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సహ కార్యావహ తిప్పరపోయిన తిరుపతి మాట్లాడుతూ పరమ పూజనీయ డాక్టర్ కేశవరామ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్ విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుండడం సంతోషంగా ఉందన్నారు. వ్యక్తిత్వ నిర్మాణంలో, సమాజ సేవలో, ధర్మ రక్షణ, దేశ సేవకు ఆర్ఎస్ఎస్ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. పంచ పరివర్తన కార్యక్రమాలను స్వయం సేవకులు ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్వయం సేవకులు బోద రాజశేఖర్, దీపక్, శ్రీకాంత్, రమేష్, కిషోర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఓసిల హక్కులు కించపరిచిన రిజర్వేషన్లు

- స్థానిక సంస్థల రిజర్వేషన్లలో ఓసీలకు అన్యాయం
- రెడ్డి సంఘాల మండల కన్వీనర్ జోర్రీగల మల్లారెడ్డి ఆవేదన



**కొమురవెల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియలో ఓసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మండల రెడ్డి సంఘాల కన్వీనర్ జోర్రీగల మల్లారెడ్డి మండిపడ్డారు. మంగళవారం మండలంలోని అయినాపూర్ గ్రామంలో రెడ్డి సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ%-%"మండలంలో ఓసీలు అధికంగా ఉన్న గ్రామపంచాయతీలను బీసీలకు కేటాయించి, బీసీలు అధికంగా ఉన్న గ్రామాలను ఓసీలకు రిజర్వ్ చేయడం పూర్తిగా అన్యాయమైంది. రిజర్వేషన్ల ప్రక్రియలో అధికారులు న్యాయం చేయకుండా తప్పిదాలు జరిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనడంతో ఓసీలకు నష్టం తప్పదు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి రిజర్వేషన్ల ప్రక్రియలో సవరణలు చేయాలని, లేకపోతే ఓసీలకు పెద్ద అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. ప్రస్తుత రిజర్వేషన్లతో ఎన్నికలు జరిగితే ఓసీల హక్కులు కోల్పోతారని, న్యాయం జరగదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో దండ్యాల దుర్గారెడ్డి, ఊడెం పులిందర్ రెడ్డి, దండ్యాల వెంకటరెడ్డి, వల్లపు వెంకట్ రెడ్డి, ఆలేటి బాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి, చల్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దసరా రోజు ప్రతి ఇంటిపై
# కాషాయం జెండా ఎగరవేయాలి

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**రాయపోల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** దసరా పండుగ రోజు ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరావేయాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు గజ్వేల్ లో అయన మాట్లాడుతూ హిందూ హైదవ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. ప్రతి హిందువు కూడా దసరా రోజు తమ ఇంటిపై కాషాయం జెండా ఎగురవేసిన హైదవ ధర్మాన్ని చాటాలాన్నారు. హిందూ ధర్మం విశిష్టత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.

# బీజేపీ యువమోర్చా రాష్ట్రాధ్యక్షుని ప్రత్యేక పూజలు



**కొండపాక సెప్టెంబర్ 30 ..ప్రజాజ్యోతి ..** కుక్కునూరు పల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామంలో దుర్గమాత మండపం వద్ద అమ్మవారి దర్శనం చేస్కొని ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షు డు గణేష్ , రాష్ట్ర నాయకులు చిత్తరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా దుర్గమాత ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి , జిల్లా పరిషత్ సభ్యులు గౌరారం కృష్ణ , సీనియర్ నాయకులు పోచమైన స్వామి, సదానంద్ గౌడ్, రమేష్, శ్రవణ్, నర్సింలు, గ్రామ పెద్దలు యాదగిరి, పరుశరాం, సత్తయ్య, ఆనంద్, సాయి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# దసరాకు పటిష్ట బందోబస్తు

- ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబరు 30 (ప్రజాజ్యోతి):** దసరా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు. దసరా ఉత్సవాలకు సంబంధించి సిద్దిపేట అర్బన్ మండలం రంగదాంపల్లి చౌరస్తాలో హనుమాన్ టెంపుల్ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, దేవాలయం కమిటీ సభ్యులతో కలసి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రంగదాంపల్లి చౌరస్తా హనుమాన్ టెంపుల్, నర్సాపూర్ గ్రామ శివారు హనుమాన్ టెంపుల్, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా హనుమాన్ టెంపుల్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయాలకు లకు వచ్చే ప్రజలు రాజీవ్ రహదారి మెయిన్ రోడ్ దాటవలసి ఉన్నందున అన్ని జాగ్రత్తలు చర్యలు తీసుకొని రోడ్డు దాటాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా రోడ్డుపై స్టాపర్స్ ఏర్పాటు చేయాలని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కు సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఆనందోత్సవాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి, ఆలయ కమిటీ మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో నిత్యాన్నదానం



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని దుర్గామాత ఆలయంలో వెలసిన అమ్మవారి వద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం పొన్నాల గ్రామానికి చెందిన అర్జున్ రెడ్డి అరుణ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినిత్యం వివిధ రూపాలతో దర్శనమిస్తున్న అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తూ గ్రామంలో నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నర్సింలు, శివకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి


- పంటల వివరాల నమోదు తప్పనిసరి - జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి




**నంగునూరు సెప్టెంబరు 30 ప్రజా జ్యోతి** యూరియా పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి అన్నారు మంగళవారం నాడు నంగునూరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం -1ని తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ (నిల్వ), పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లో నమోదైన ప్రకారం ఎరువులు ఉన్నదీ లేనిదీ పరిశీలించారు. యూరియా పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. యూరియా పంపిణీ సజావుగా అయ్యేటట్లు దృష్టి సారించాలని సూచించారు. ఎరువుల దుకాణాల్లో స్టాక్ వివరాలను క్రమం తప్పకుండా ప్రదర్శించాలని చెప్పారు. స్టాక్ రిజిస్టర్ లను నిర్వహించాలని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు కారంపూరి శ్రీనివాస్ కు సూచించారు. అనంతరం అంతర్జాలం ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంట సాగు వివరాలను నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో తనిఖీ చేశారు. సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి ప్రతి రైతు పంట సాగు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటల వివరాల నమోదు ఆధారంగానే రైతులు పండించిన పంటను ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి గీతతో పునః తనిఖీలో భాగంగా రైతుల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. క్లస్టర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన రైతుల పంటల సాగు వివరాలను ప్రతి వారం పునః తనిఖీ చేస్తామని చెప్పారు. పునః తనిఖీలో భాగంగా ఘనపురం గ్రామంలో 15 సర్వే నెంబర్లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పంటలను సందర్శించినట్లు తెలిపారు. రైతులు తమ పంట సాగు వివరాలను నమోదు చేసుకోవడం తప్పనిసరి అని చెప్పారు. పంట సాగు వివరాల నమోదు ఆధారంగానే పంట నూర్పిడి అయిన తరువాత ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చేపడుతుందన్నారు. పంట సాగు వివరాలను నమోదు చేసుకోక పోతే ధాన్యం విక్రయాల సమయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి

**కొల్చారం( ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 30:** విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెల మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో కొల్చారంలో జరిగింది .బాధితుడు ఎండుగుల దుర్గయ్య తనకున్న రెండు గేదెలను మేత కోసం గ్రామ శివా రులోని పెరుమాండ్లకుంట వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ గేదెలు మేత మేస్తూ ఉండగా ఎల్ టి లైన్ తెగిపడడంతో గమనించకుండా వెళ్లిన గేదెలు విద్యుత్ షాక్ తో మృత్యువాత పడ్డాయి. ఇది గమనించిన దుర్గయ్య వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేసి సంఘటన స్థానానికి చేరుకున్నారు. విద్యుత్ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. లక్ష రూపాయల విలువైన గేదెలు ప్రమాదంలో మరణించాయని నష్టపరిహారం ప్రభుత్వం తరఫునుంచి అందించాలని బాధితుడు దుర్గయ్య కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థు విజయం ఖాయం: ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురుతుందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ అభ్యర్థులు సత్తా చాటతారనే నమ్మకం ఉందని అంజిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసిందని, దశాబ్దకాలం పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోయిందని, వచ్చే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు,



ప్రస్తుతం జరుగుతున్నవి కార్యకర్తల ఎన్నికలేనని, తమ గెలుపు కోసం ఇంతకాలం పనిచేసిన కార్యకర్తలకు తాను పని చేయడానికి సిద్ధమని అన్నారు. గెలుపు ఖాయం కావాలంటే బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్లు నుంచి గ్రామ పంచాయతీ భవనాల వరకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నదని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే స్థానిక ఎన్నికల్లోనూ పునరావృతమవుతాయని అంజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్,మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి,దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ విజయదశమి మహోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి) :** విజయదశమి మహోత్సవంలో భాగంగా జశ్రీ దుర్గా మాత దేవి అమ్మవారు అనుగ్రహంతో తొమ్మిదవ రోజు హోమం పూర్తి చేసుకోవడం జరిగింది. శ్రీ దుర్గ మాత దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ పాదా నివారణ కలుగును. అన్నింట విజయం లభించును. కావున ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు లీడర్ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మ ప్రజలుకు సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ బాధా నివారణ కలగాలని, అన్నింట విజయం లభించాలని కోరుతూ నిజాంపేట్‌లో వెలసినటువంటి పురాతన మైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి శ్రీ దుర్గామాత దేవి పాసుపతం హోమంలో పాల్గొని అమ్మవారిని ఆరాదించడం జరిగింది. అమ్మవారి పూజా కార్యక్రమాలు ఎంతో నిష్టతో అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. అదేవిధంగా ఈరోజు భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కొలన్ భద్ర రెడ్డి, కడియాల ఇందిరా,బొర్రా అశోక్, బొర్రా చందు, కొలన్ మహిపాల్,ఏనుగుల మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, ఆదిరెడ్డి, రామానాయుడు, కృష్ణ మరియు నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## మాదాపూర్ శిల్పారామంలో నవరాత్రి బతుకమ్మ దసరా వేడుకలు






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామములో నవ రాత్రి, బతుకమ్మ & దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మను పేర్చి సద్దుల బతుకమ్మను నిర్వహించుకున్నారు. శిల్పారామం, సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో లోక్ కళా యాత్ర జానపద నృత్యోత్సవం ఎంతగానో అలరించింది. తెలంగాణ కోలాటం, జమ్మూ డోంగ్రి నృత్యం,పంజాబ్ భాంగ్రా నృత్యం,చత్తీస్గర్ద్ గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ నృత్య లు ఎంతగానో అలరించాయి. డాక్టర్ రమాదేవి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మామవతు శ్రీ సరస్వతి, అందముగా, హిరణ్మయిమ్ లక్ష్మి, కృష్ణ జనన శబ్దం, అలువేలుమంగా, భో శంభో అంశాలను నిషిక, ప్రేరణ, శ్రీజ, ధనుష్య, దివ్య, హర్షిని, మానస, సురేఖ, మధులిక, షణ్ముఖ ప్రియా, పల్లవి, శ్లోక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ,

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్
- శంషాబాద్ మండలం చౌదర్ గూడలో ప్రభుత్వ భూమి అక్రమలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు
- ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 160 ప్రభుత్వ భూమిలో హైదరాబాద్ చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి చదును చేసి ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మిస్తున్నారని ఫిర్యాదు రావడంతో వెంటనే శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని ప్రభుత్వ భూమిలో పనులు నిలిపివేసి, బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించిన, నిర్మాణాలు చేపట్టిన అది చట్ట విరుద్ధమని అలా ఎవరైనా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు అమ్మిన కొన్న కూడా నేరమన్నారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని మరోసారి అక్కడ ఎలాంటి పనులు చేసిన క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమించినట్లు నిర్మాణాలు చేపట్టినట్టు తెలిస్తే నేరుగా శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## సిపిఐ నేషనల్ కమిటీ సభ్యుడు పాలమాకుల జంగయ్యను సన్మానించిన సిపిఐ నాయకులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుండి 20 ఐదు వరకు చండీగర్ లో జరిగిన 25వ మహాసభలలో రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్యను సిపిఐ నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా సభ్యునిగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది.మహాసభలో ఎన్నికైన తర్వాత మొదటిసారిగా శంషాబాద్ వచ్చిన సందర్భంగా మంగళవారం సిపిఐ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పాలమాకుల జంగయ్యను శంషాబాద్ మండలం సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు, ఏఐటియుసి నాయకుడు గిలకరాజు తదితరులుపాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పదిలం!



- కార్యకర్తల్లో చైతన్యం పెరగాలి
- నాయకత్వ లోపం ఉంటే సరి చేసుకుందాం !
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కార్యకర్తలకు దిశ నిర్దేశం

**తాండూరు, సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** తాండూరు నియోజకవర్గంలోని ఎంపిటీసీ, జడ్పీటీసీ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ గెలుచుకోవడం ఖాయమనే దీమా అందరి లో ఉండాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసం వద్ద గల పార్టీ కార్యాలయంలో తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్, తదితర మండలాలకు చెందిన కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగ నున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు సొంతం చేసుకుని సత్తా చాటుతామని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు హామీలు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పారని విమర్శించారు. బీఆర్ఎస్ శ్రేణులు 'బాకీ కార్డు' ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తెలియ పరిచే విధంగా ప్రజలకు వివరించేలా ప్రచారం చేయాలన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంపీటీసీ పరిధిలోని ముఖ్య నాయకులతో కమిటీలు వేల్చిన అవసరం ఉందన్నారు. పార్టీ శ్రేణులు అందరు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర యువ నాయుకులు





బొంగునూరి కిషోర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఆయన 128, డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు. ప్రతి మండపంలో స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా, బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో దర్శనాలు చేశారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి ఇచ్చే పండుగ. అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. ఈ సందర్భనలో కావాలి గణేష్,, నరసింహ రెడ్డి ప్రేమ్ కుమార్, సాదు యాదవ్, కుమార్ యాదవ్, ప్రుధ్వీ శ్రీశైలం యాదవ్,, గజ్జ జగన్ ముదిరాజ్ మహేష్ కాంగ్రెస్ స్థానిక నాయకులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు మహిళల ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని లింగంపల్లి విలేజ్, రాజీవ్ గృహకల్ప, ఆరంభ టౌన్షిప్,పలు కాలనీల్లో ఆయా ఉత్సవ కమిటీ వారు ప్రతిష్టించిన శ్రీదుర్గా మాత అమ్మవారిని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం లింగంపల్లిలో చండీ హోమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమం లో పాల్గొని భక్తులకు వడ్డించారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయా లకు ప్రతీకైనటువంటి సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాటలు పాడుతూ.. సాంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ... తెలంగాణ ఆడబిడ్డలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి,ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్, మాజీ ప్రెసిడెం ట్ రవీంద్ర రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్, ట్రెజరర్ సుధా, ఆర్గనైసింగ్ సెక్రటరీ విజయలక్ష్మి, కుటుంబ రావు, విక్రమ్, సురేష్ రాథోడ్, ఎల్లేష్, హరి, భగత్ సింగ్ యూత్ ప్రణయ్, గౌతమ్, వినయ్, రాకేష్, నవీన్, విక్రమ్ యాదవ్, రాజేష్, హేమంత్, మహిళలు భాగ్యలక్ష్మి, చంద్రకళ, కళ్యాణి, లక్ష్మి, కుమారి, జయ, జయమ్మ, సుధారాణి, పుష్ప, గౌసియా, కమళ, రోజా ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కార్మికులకు చీరలు అందించిన రవీందర్ యాదవ్

- బతుకమ్మ, దసరా సందర్భంగా అందజేత - ప్రభుత్వం చీరలకు ఇవ్వకుండా దగా చేస్తుంది
- పేదలు సంతోషంగా పండుగను జరుపుకోవాలి - కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎగ్గొట్టిన వాటితో సహా మహిళలకు ఇస్తాం
- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లిలోని పేద కార్మికులకు భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ చీరలు అందజేశారు.రవీందర్ యాదవ్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కార్మికులకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా కానుకగా మహిళలకు చీరలను పంచారు.పలువురు కార్మికులు రవీందర్ యాదవ్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా చీరలను అందుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఇస్తున్నట్లే ఈ ఏడాది కూడా మహిళలకు,పేదలకు దసరా కానుకను అందించానని తెలిపారు.భారాస అధినేత కేసీఆర్ హయాంలో మహిళలకు బతుకమ్మ చీరలు అందేవన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది చీరలు ఇవ్వకుండా మహిళలను దగా చేస్తుందని విమర్శించారు.రెండు చీరలు ఇస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్క చీరను కూడా అందించలేదన్నారు. పేదలకు చేయాలని మనస్సున్న మహారాజు ఒక్క కేసీఆర్ మాత్రమేనని మరోసారి స్పష్టం అయ్యిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డిది దోచుకోవడమే తప్ప పేదలకు సాయం అదించే గుణం కాదని రుజువైందని వెల్లడించారు.వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి వస్తుందని, ఇప్పుడు ప్రభుత్వం ఎగ్గొట్టిన చీరలతో సహా కేసీఆర్ ప్రభుత్వంలో అందిస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** లింగంపల్లి తారా నగర్ జగదంబ సెంటర్లో శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని పూజా కార్యక్రమాలు నిర్వహించిన తదుపరి అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ దుర్గ భవాని ఆశీస్సులు అందరి పైన ఉండాలని అందరూ ఆనందంగా జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత దేశంలో ప్రతి పండగ మనుషుల కలయిక, కుటుంబాల కలయిక మరియు మతాల కలయిక, ఆప్యాయత అనురాగాలతో ఒకరినొకరు మనస్ఫూర్తిగా పలకరించుకుంటూ కష్టసుఖాలు మాట్లాడుకుంటూ హాయిగా నవ్వుకోవడం కోసమే. బంధాల మధ్య ఏ చిన్న రాగద్వేషాలు ఉన్న అవన్నీ మర్చిపోయి,ఉన్న ఈ చిన్న జీవితాన్ని హాయిగా గడిపేద్దాం అని అన్నారు.ఆ దుర్గ భవాని కరుణ కృపా కటాక్షాలు ఎల్లవేళలా అందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవతను కోరుకుంటున్నాను అని అన్నారు పూజా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ దుర్గా భవాని ఉస్సో కమిటీ సభ్యులు భీమిలి శ్రీనివాస్ ముదిరాజ్, మహేష్ కుమార్ తివారి,రవి గౌడ్,రవిచంద్ర, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్,బృందం,శ్రీధర్,పవన్, గోపి నగర్ బీసీ సంఘం అధ్యక్షులు ఎస్ హరికృష్ణ చారి, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్,శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు,అందెల సత్యనారాయణ యాదవ్, తారా నగర్ సిరి లింగంపల్లి ప్రాంతంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు.

## ఎంపీడీవో కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్న ప్రజలు

- ఖాళీ కుర్చీలతో ఎంపీడీఓ కార్యాలయం..



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని సమయ పాలన పాటించని చౌడాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు...కార్యాలయంలో ఖాళీ కుర్చీలు తప్ప అధికారులు ఎవ్వరు లేరు ప్రజలు ఏదైనా అవసరం కోసం కార్యాలయనికి వస్తే మీ పనులు చెయ్యడానికి మా అధికారులు ఉన్నారనీ,ఎంపీడీఓ నాతో మీకు పని లేదని వచ్చిన ప్రజలను దాబాయించడం జరుగుతుంది.సమస్యలు పరిష్కారించండి అంటు వచ్చిన ప్రజలను కార్యాలయం నుండి బయటకు పంపించడం జరుగుతుంది.అంత మా ఇష్ట రాజ్యం మీకు ఎందుకు అంటు ఓ వైపు మాట్లాడుతున్నాడు..ప్రతీ రోజు సమయ పాలన పాటించకుండా తమ ఇష్టం వచ్చినట్టు ప్రజా పరిషత్ కార్యాలయనికి వస్తున్నా ఎంపీడీఓ ఆయనను ఆదర్శంగా తీసుకుని క్రింది స్థాయి ఉద్యోగులు కూడా సమయ పాలన పాటించడంలేదని మండల కేంద్రంలోని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.అస్సలు ఎంపీడీఓకి కార్యాలయం పైన ఏమైనా సంబంధం ఉన్నట్టా,లేనట్టా అని ప్రశ్నిస్తున్నారు.మండల కేంద్రంలో ఉన్న నర్సరీలను పట్టించుకోవడం లేదు,సమస్యలు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు.ఈ విషయం పై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## చాలీచాలని వేతనాల్లో కోతలా!

- ఔట్సోర్సింగ్ కార్మికులపై కాంట్రాక్టర్ కక్ష సాధింపు చర్యలు
- సీసీఐ కంపెనీ ముందు నిరసన తెలిపిన కార్మికులు



**తాండూరు సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామ శివారులోని సిసిఐ ( సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ) కంపెనీలో ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులపై కాంట్రాక్టర్ కావాలని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. చాలీచాలని వేతనాల్లో కోతలు విధిస్తూ మాకు నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఒప్పందం ప్రకారం ఇతర కంపెనీలలో చెల్లించిన విధంగా కాకుండా కావాలని ఇచ్చే వేతనాల్లో కూడా కోత విధిస్తున్నారని చెప్పారు. కంపెనీలో క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికులతో పాటు విధులకు గైరాజరైన కార్మికులపై ఉన్న కోపాన్ని మాపైన చూపిస్తే ఎలాగని ప్రశ్నించారు. గతంలో దినసరి వేతనంగా రూ 610 రూపాయలు ఇచ్చేవారని కానీ ప్రస్తుతం రూ 510 రూపాయలు చెల్లించి రూ 100 రూపాయల కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. పనిచేసిన కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జీవన్గి జగదీశ్వర్ కుమారుని పరామర్శించిన మాజీఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్ సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన సోంమ్ శెట్టి జగదీశ్వర్ కుమారుడు ఓంకార్‌కు తాండూర్ శివ సాయి ఆస్పత్రిలో పేగుఆపరేషన్ చేయడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని మంగళవారం రోజు తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శించి ధైర్యంగా ఉండు నేనున్నానని అన్నారు. వారి వెంబడి బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి, వీరారెడ్డి, రంగారెడ్డి, దస్తయ్య గౌడ్, రాములు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పాండురంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ షెడ్లను, నిర్మాణాలను తొలగించాలి

- సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ షెడ్లను తొలిగించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ఎ. రమేష్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు వేస్తున్నారు అని గుర్తు చేశారు. చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడ పడితే అక్కడ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అని అన్నారు. కనుక వెంటనే అక్రమ నిర్మాణాలను తొలిగించాల్లని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి. దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన ఎచ్ఎంటి ఎచ్‌బిఎస్ డైరెక్టర్స్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఎచ్ఎంటి హౌసింగ్ బిల్డింగ్ డైరెక్టర్స్‌గా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం ఎచ్ఎంటి యూనియన్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కారించి.. పుష్పగుచం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్ బి ఎస్ జనరల్ సెక్రెటరీ పండరి, వైస్ ప్రెసిడెంట్ టివి.సత్యనారాయణ, తులసీదాస్, శ్రీశైలం, కామేశ్వర స్వామి, వెంకన్న, మరియు హెచ్ఎంటి యూనియన్ లీడర్స్ అసోసియేషన్ జిఎస్ శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, కేశవ్, లక్ష్మణ్ జి.శ్రీహరి, శ్రీనివాస్ నాయక్, నరసింహ చారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల,సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు.ఏదైనా ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కంట్రోల్ రూమ్ నెంబర్ : 9666234383.అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ.చ తప్పకుండ పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## నవదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)



జగిత్యాల పట్టణ గోవింద్ పల్లి లో నవదుర్గ సేవా సమితి ట్రస్ట్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో గోవింద్ పల్లి నవదుర్గ పీఠ క్షేత్రం దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై దుర్గా మాతా కు ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో సత్కరించిన్న నవ దుర్గ సేవా సమితి సభ్యులు.

## ఘనంగా జరుపుకున్న సద్దుల బతుకమ్మ వేడుకలు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం అరవింద్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో సోమవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వందలాది బతుకమ్మలు పోటీకి



రాగా 10 బతుకమ్మలకు గీతా సిల్క్ హౌస్ అధినేత కస్తూరి లహరి, బహుమతులు ప్రధానం చేశారు. విజేతలకు మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చైర్మన్ భోగ శ్రావణి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గుడి కందుల శ్రీనివాసు, వీరబత్తిని శ్రీనివాసు, కొత్త మోహన్ ,బట్టు సునీల్,ఎలగందుల నాగభూషణం, అనంతుల ప్రేమ్ కుమార్,రావికంటి రాములు,మానుక సంతోష్,ఎర్ర రంజిత్ కుమార్, కొత్తపెల్లి శ్రీనివాస్,కొత్త పెల్లి నాగభూషణం,ఊటూరి అశోక్,కే ఎల్ వి కృష్ణ, సామాజిక కార్యకర్త తవు టు రామచంద్రం, బేతి కృష్ణారెడ్డి, ఎన్నాకుల అశోక్ బట్టు అరుణ్ కుమార్ ఊటూరి ఉమాపతి తదితరులు

## ఉస్మానియాలో పిహెచ్డి అడ్మిషన్ పొందిన జూనియర్ లెక్చరర్లు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్30,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలోని కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో లెక్చరర్ గా పని చేస్తున్న జక్కుల ఉష (మ్యాథ్స్) మరియు మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో లెక్చరర్ గా పని చేస్తున్న ద్యావనపల్లి అనీష్ (మ్యాథ్స్) ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన పిహెచ్డీ లో అడ్మిషన్ సాధించారు. వీరి ఎంపిక పట్ల పలువురు లెక్చరర్లు అభినందనలు తెలియజేశారు..



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని జగిత్యాల ఎమ్మెల్యే, తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు.

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి )

జగిత్యాల పట్టణం పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహా బతుకమ్మ పండుగ సంబరాల్లో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతకుమారి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.తీరొక్క పూలను అందంగా పేర్చి ఆటపాటలతో పూలనే పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండగ జరుపుకోవడం సంతోషకరమన్నారు.మహిళలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా గౌరీ దేవికి పూజలు జరిపి బతుకమ్మ ఆట పాటలతో కోలాటాల నృత్యాల నడుమ వేడుక ప్రాంగణం పులకించింది. రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మన సంస్కృతి సంప్రదాయాలను ఖండాంతరాలను దాటిస్తూ అందరికి తెలిసేలా బతుకమ్మ పండుగ జరుపుకోవడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్,%ంజూ% రఘు చందర్,%ూశీ% శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు,%ఌవీజ% రజిత, మెప్మా,ఇంజనీరింగ్,శానిటరీ సిబ్బంది,వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది మహిళలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నిస్పక్షపాతంగా ఎన్నికలు విధులు నిర్వర్తించాలి

### కలెక్టర్ హరితస్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులకు ఎంసీసీపై శిక్షణ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 30 (ప్రజాజ్యోతి)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్( ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్షం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై వివరించారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు. సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షర్ఫుద్దీన్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నార





## శ్రీ మహా గౌరీ దేవి నవరాత్రి ఉత్సవంలో రెడ్డబోయిన గోపి

ముస్తాబాద్ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి )

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ మరియు ఆవునూరు గ్రామాలలో వివిధ మండపాలలో కొలువుతీరిన



అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదులు స్వీకరించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి తదనంతరం వివిధ సంఘాల యూత్ సభ్యులు చిరు సన్మానం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి జిల్లా సెక్రెటరీ మిస సంజీవ్ అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ కోలా కృష్ణా వరి వెంకటేష్ గూడెం మల్లేశం రవి మహేష్ రాజు రాజేష్ మరియు కార్యకర్తలు వివిధ సంఘాల యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో గుడి గంటలు మాయం

### 30వేల విలువ చేసే ఇత్తడి గంటలు చోరీ

ఇల్లందకుంట,సెప్టెంబర్30( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మహేష్ తెలిపారు. మంగళవారం ఉదయం గీతా కార్మికులు ఎల్లమ్మ ఆలయం కు పూజ కోసం వెళ్లగా ఆలయంలో ఉన్న 30వేల విలువ చేసే రెండు ఇత్తడి గంటలు కనిపించడం లేదని అన్నారు. గౌడ సంఘ సభ్యులతో కలిసి





ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతం లో కూడా మూడు సార్లు రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ జరిగిందని చోరీ చేసిన వారికి కనుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కొండ వీరయ్య, నాగపూరి సంపత్, పరకాల విజయ్, నెరేళ్ళ వెంకట రాజ్యం, మోటాపోతుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం




కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి:

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సేవలందించి మంగళవారం పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సి.ఎస్.బి. లో ఎస్సైగా పనిచేసిన ఆర్.రవీందర్ రెడ్డి,టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో లో ఏఎస్సైగా పనిచేస్తున్న ఎన్. భాస్కరచారి, కరీంనగర్ రూరల్ పిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా కె.వెంకటేశ్వర్లు ఉన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి.

### దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాద వితరణ చేసిన గుర్రాల దంపతులు.

సుల్తానాబాద్, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):

దుర్గామాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, దుర్గామాత దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని బిజెపి నేత మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం లావణ్య కోరారు. మంగళవారం చత్రపతి శివాజీ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాతశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద గుర్రాల మల్లేశం లావణ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ





కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రాల లావణ్య మల్లేశం మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. చత్రపతి శివాజీ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల లావణ్య మల్లేశం, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు కంకణాల తిరుపతి, ముదిరాజ్ సంఘం కార్యదర్శి కంకణాల సతీష్, యూత్ అధ్యక్షులు భరత్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి ఉస్థెం వినయ్, ఉస్తం విజయ్ తో పాటు మహిళలు, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు బైక్ లు ఢీకొని ఇద్దరు మృతి

సుల్తానాబాద్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)

సద్దుల బతుకమ్మ, పండుగ పూట సుల్తానాబాద్ లో విషాదం చోటు చేసుకుంది. సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ మృతి చెందారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన స్థానిక సివిల్ ఆస్ప త్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసే అవుట్సోర్సింగ్ ఉద్యోగి ముత్యం రాకేష్ (29), ప్రైవేట్ స్కూల్ లో పనిచేసే పూదరి రోహిత్ అలియాస్ అభి (24), సుగ్లాంపల్లికి చెందిన పాపని ఆదర్శ్ (22) ముగ్గురు స్నేహితులు. వీరు సుద్దాల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా, మరో బైక్ పై వెళ్తున్నఅల్లీపూర్ గ్రామా నికి చెందిన గసిగంటి రఘు (21) ఎదురెదురుగా ఢీకొన్నారు. నలుగురు తీవ్రంగా



గాయపడగా కరీంనగర్ లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇందులో రాకేష్ హాస్పిటల్లో మరణించగా, రోహిత్ మార్గమధ్యంలోనే కన్నుమూశాడు.గాయ పడిన మరో ఇద్దరు రఘు, ఆదర్శ్ కరీంనగర్ లో చికిత్స పొందుతున్నారు. ఘటన స్థలాన్ని సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ సందర్శించారు.

## శభాష్ సెక్రటరీ "రామకృష్ణ" గ్రామ ప్రజల సన్మానం.

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా ఏర్పాట్లు చేసిన గొల్లపల్లి గ్రామ సెక్రెటరీ రామకృష్ణను గ్రామానికి చెందిన రెడ్డి సంక్షేమ సంఘం ,రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్ఎంపిపీ ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,రెడ్డి సంఘం పెద్దలు సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ కొరకు మైదానం , లైట్లు ,మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి తగిన ఏర్పాట్లను మైదానాన్ని శుభ్రపరచి రాత్రి 12 గంటల వరకు ప్రజలందరూ ఇళ్లకు వెళ్లే వరకు ,తగిన సౌకర్యాలను ఏర్పాటుచేసిన గ్రామ సెక్రెటరీ ప్రజలందరితోపాటు వివిధ సంఘాల కుల పెద్దలు ,ఆయనకు అభినందనలు తెలుపుతూ పాలకవర్గం



లేకపోయినా ప్రజల మనలను అందుకున్న గ్రామ సెక్రెటరీ రామకృష్ణకు ,ప్రతి ఒక్కరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి రెడ్డి సంఘం వారిచే ఆయనకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం పెద్దలు పాతూరు వెంకటరామిరెడ్డి ,లక్ష్మారెడ్డి ,గన్న రాజిరెడ్డి, పాతూరు గోపాల్ రెడ్డి ,జైపాల్ రెడ్డి, సతీష్ రెడ్డి, నవీన్ రెడ్డి శాలువా తో సన్మానించి అభినందించారు.

## నూతన వధూవరులకు కూసంపూడి ఆశీర్వాదం.

సత్తుపల్లి సెప్టెంబర్31(ప్రజా జ్యోతి)

పట్టణానికి చెందిన ఓ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ లంకా డేవిడ్(లేటు) లక్ష్మి ల కుమారుడు రాజేష్,శ్వేత నూతన వధూవరులు సోమవారం వివాహం జరగగా, మంగళవారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రిసెప్షన్ వేడుక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి



మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆశీర్వదించిన వారిలో షేక్ చాంద్ పాషా, అద్దంకి అనిల్, మేకల నరసింహారావు తదితరులు ఉన్నారు.

## మ్యాటర్ ఖమ్మంలో ఎక్స్‌పీరియన్స్ హబ్ ప్రారంభం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక తెలంగాణ ఎలక్ట్రిక్ భవిష్యత్తుకు శక్తినిచ్చే అడుగు ఖమ్మం, 30 సెప్టెంబర్ 2025 భారతదేశ ప్రముఖ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఆవిష్కర్త మాటర్ ఖమ్మంలో తన కొత్త ఎక్స్‌పీరియన్స్ హబ్‌ను ప్రారంభించింది. ఇది మాటర్ వేగంగా విస్తరిస్తున్న రిటైల్ నెట్‌వర్క్‌లో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది.ప్రారంభోత్సవానికి మాటర్ లీడర్‌షిప్ టీం, డీలర్ భాగస్వాములు మరియు రైడర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా




మాటర్ వ్యవస్థాపకుడు గ్రూప్ సీఓఓ అరుణ్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఖమ్మంలో ఈ కొత్త హబ్ ద్వారా ప్రపంచస్థాయి ఈవి టెక్నాలజీని ప్రజలకు చేరువ చేస్తున్నాము.



ఏరా మోటార్‌సైకిల్ స్మార్ట్, క్లీన్ మరియు ఉత్సాహభరితమైన రైడ్ అనుభవాన్ని అందిస్తుంది అన్నారు.డీలర్ ప్రిన్సిపల్ బాస భవాని మాట్లాడుతూ ఖమ్మంలో సుస్థిర మొబిలిటీపై ఆసక్తి పెరుగుతోంది.మాటర్ తో భాగస్వామ్యం చేసి,ఆధునిక ఈవి టెక్నాలజీని మా సమాజానికి అందించడంపై మేము గర్విస్తున్నాము అన్నారు. ఏరా 5000 ప్రపంచంలోనే మొదటి గియర్ ఎలక్ట్రిక్ మోటార్‌బైక్ హైపర్‌షిఫ్ట్ 4-స్పీడ్ గేర్‌బాక్స్, 172 కిమీ రేంజ్, 7" స్మార్ట్ టచ్ డాష్‌బోర్డ్,లైఫ్‌టైమ్ బ్యాటరీ వారంటీతో ప్రత్యేకతను సంతరించుకుంది.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

### జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు ఏర్పాటుచేసిన పంచాయతీ సిబ్బంది

చంద్రుగొండ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి



ప్రజా జ్యోతి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన" జాతీయ రహదారిపై లారీ బోల్తా" అనే కథనానికి అధికారులు స్పందించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం జాతీయ రహదారి అయ్యన్నపాలెం మూల మలుపు వద్ద విద్యుత్ దీపాలు లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు ఇప్పుడు అధికారులు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయటం వలన ప్రమాదాలు జరగకుండా ఉంటాయని గ్రామస్తులు తెలియజేశాను అధికారులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## గంజాయి రహిత మండలం గా పినపాక మారాలి

### -సీఐ వెంకటేశ్వరరావు

పినపాక, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి ):

పినపాక మండలాన్ని గంజాయి రహిత మండలం గా మార్చాలని ఈ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు గ్రామ యువతకు సూచించారు. మంగళవారం ఈ.బయ్యారం క్రాస్ రోడ్డు లో, ఏడూళ్ల బయ్యారం సీఐ ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలో గంజాయి సేవించడం వలన కలిగే నష్టాలను వివరించారు . గంజాయి సేవించిన అమ్మిన ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం ఉన్న శిక్షల గురించి వివరించారు, ఇటీవల నమోదు అయిన గంజాయి కేసు లో వ్యాపారం చేసే ముద్దాయిల కి సంబంధించి 23 లక్షల విలువ గల వాహనాల మీద ఈ చట్టం ప్రకారం ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గంజాయి రహిత గ్రామం గా ఉండాలని సీతంపేట గ్రామ ప్రజలకు తెలిపారు.ఎవరైనా గంజాయి ఉపయోగించితే పోలీస్ కీ సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఈ కార్యక్రమం లో యస్ ఐ సురేష్, ఎ యస్ ఐ మల్సూర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కు అప్పజెప్తున్న కేంద్ర రాష్ట్ర పాలకులు

సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి )

దేశంలో వ్యవసాయ రంగాన్ని మొత్తం పెట్టుబడుదారులైన ఆదాని, అంబానీ అంబానీలకు, అప్పజెప్పడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన కృషి సలుపుతున్నారని దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వెంకన్న, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మడి హనుమంతరావు పిలుపునిచ్చారు.స్థానిక నీలం రామచంద్రయ్య భవన్ లో సారా అంజన్న సభ ప్రాంగణంలో జరిగిన అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం కల్లూరు డివిజన్ ప్రథమ మహాసభ డివిజన్ అధ్యక్షులు గంట శ్రీనివాస అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికీ వ్యవసాయ రంగాన్ని మొత్తాన్ని నిర్వీర్యం చేయడం కోసం, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయడం కోసం ప్రయత్నాలు జరుపుతున్నారని, పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,సోమనాథ్ సిఫారసులు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని వారు అన్నారు. నేడున్న నిత్యవసర ధరల ప్రకారంగా ఒక కుటుంబానికి జీవించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులు లెక్కల ప్రకారం గానే రూ..26వేల రూపాయలు కావాల్సిన




అవసరం ఉందని, కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో దాదాపు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు బ్రతకటానికి నెలకి 26వేలు కావాల్సి ఉంది.ఈ ఆదాయం సమకూర్చే శక్తి మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నది కానీ ఈ ప్రభుత్వాలు వేల లక్షల కోట్ల ఆస్తులు సంపన్నులకు లక్ష కోట్ల రుణాలు మాఫీ చేసి ఇతర రాయి తెలుస్తున్నారు.కానీ కష్టజీవులైన కూలీలకు ఇవ్వటానికి వీరికి చేతులు రావటం లేదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మికులకు సమగ్రహ చట్టాన్ని అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు కాలేదని అదే విధంగా గ్రామీణఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి200 పని దినాలు కల్పించి రోజు కూలీగా 600 రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.

అనంతరం మహాసభకు ముందు డివిజన్ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు అరుణోపాతాన్ని ఎగరవేగా డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు అమరవీరుల సంతాపా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి తాటి రాజు సందేశాలు ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమంలో సున్నం కృష్ణ, కుంటా కృష్ణ, సంఘసాని వెంకటేష్, సారా కిషోర్, మారుతి శ్రీను, నల్లబోతుల మాణిక్యం, బూరుగు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల గ్రామ పంచాయతీలు,ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా,ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు,737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, మండల గుర్తింపు ప్రకారం 20 జెడ్పీటీసీలు, 283 ఎంపీటీసీలు,1580 ఎంపీటీసీ పోలింగ్




స్టేషన్లు, 593 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 16 ఎస్.ఎస్.టి.టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 10 నాటికి ఉన్న ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425,ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మందికి ఓటు వేయడానికి అవకాశం ఉందని తెలిపారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని, ప్రతి విడతలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ,గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ,జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు,విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు,99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 20 ఎఫ్.ఎస్.టి, 16 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 20 జెడ్పిటిసి స్థానాలకు 4 ఎస్టీ, 4 ఎస్సీ, 8 బీసీ, 4 అన్ రిజర్వ్ క్యాటగిరి



కేటాయించామని, 283 ఎంపీటీసీ స్థానాల్లో 50 ఎస్టీ, 58 ఎస్సీ, 103 బీసి, 72 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 20 ఎంపీపీ స్థానాల్లో 5 ఎస్టీ , 4 ఎస్సీ, 8 బీసి, 3 అన్ రిజర్వ్, 571 గ్రామ పంచాయతీ స్థానాలకు 171 ఎస్టీ , 110 ఎస్సి, 190 బీసి, 100 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్,పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత,మీడియా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబారాన్ని అంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు

### వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు

### బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):

మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ బస్తీలోని తాటిపల్లి ఎంక్లేవ్లో గల తాటిపల్లి శంకరబాబు-రాజేశ్వరి స్వగృహంలో బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు ఆటపాటలతో, కోలాట నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని ప్రముఖ వస్త్రాలయం వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషాలు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. బతుకమ్మ విజేతలు మొదటి విజేత ఎస్. లావణ్యకు రూ.10 వేల విలువ గల చీర, 2వ బహుమతి బొల్లం నర్సమ్మకు రూ.5వేల విలువ గల చీర, 3వ బహుమతి బొడ్ల జ్యోతికి రూ.3 వేల విలువ గల చీర, కొల్లు నాగమణి, బోగా పద్మావతిలకు కన్సోలేషన్ ప్రైజెస్ ను అందచేశారు. ఈ పోటీలకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. లావణ్య, కోనేరు దివ్య, ఉ



మెన్స్ కాలేజ్ లెక్చరర్ కె.లావణ్య, డాక్టర్ వందనపు స్వప్నలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి రాజేశ్వరి, అయితా విజయలక్ష్మి, కంభంపాటి కౌస్తుభమణి, గునిపాటి గిరిజ, చారుగుండ్ల ఉమాసుందరి, పల్లపోతు కవితాలక్ష్మి, చిత్తలూరి ఆదిలక్ష్మి, మిట్టపల్లి కుమారి, బోగా పద్మావతి, బోగా మాధవి, పసుమర్తి వాసవి, అత్తులూరి పార్వతి, తెరాల శ్రీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత మండపం వద్ద మహా మహా అన్నదానం

### అమ్మవారికి అలంకరణలు, పూజలు

రఘునాధపాలెం : ప్రజా జ్యోతి

దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవాలు బతుకమ్మ సంబరాలు పాపటపల్లి రైల్వే,కాలనీలో ఘనంగా అమ్మవారు వివిధ రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. రైల్వే కాలనీ లో



కొలువైన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వ ర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండ డంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నా రు. దుర్గామాత విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకుంటున్నారు. బతకమ్మ సంబరాల్లో మహిళలు ఉత్సాహంగా కోలాటంతో నృత్యాలు చాలా అద్భుతంగా కనులు విందుగా చేయగా రైల్వే కాలనీ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

ఇల్లందు, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:




పట్టణంలోని జగదాంబ సెంటర్ లో ఉదయం విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. జగదాంబ సెంటర్ లోని ఓ ఇంట్లో సోలార్ ప్యానల్స్ క్రింది నుండి పైకి తరలించే క్రమంలో ఆ ప్యానల్ కు హై టెన్షన్ విద్యుత్ వైర్ తగలడంతో మాజీ సహారా మేనేజర్ రామాంజనేయులు (50) అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా 108 ద్వారా ప్రభుత్వ మార్చురీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దసరా వేడుకలను జయప్రదం చేయండి

ఇల్లందు, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 2న ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో సింగరేణి గ్రౌండ్ ( బ్లాక్ డైమండ్ స్టేడియం) లో జరిగే దసరా ఉత్సవాలకు ప్రజలు



అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు లు కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది, సన్నీ, కెవ్వు కార్తీక్, వినోద్, సింగర్ సిగ్మా హాజరు కానున్నట్లు, వివిధ రకాల నృత్యాలు కూడా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా జమ్మి పూజతో పాటు పాలపిట్ట దర్శనం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, చెన్నూరి శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

- దుర్గాదేవి అనుగ్రహం అందరి పై ఉండాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి
- తాళ్ళ ఊకల్ లో భక్తులకు మహా అన్నదానం

మరిపెడ,సెప్టెంబర్30(ప్రజా జ్యోతి) అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిపెడ మండలం తాళ్ల ఊకల్ గ్రామంలో కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ముందుగా ఆయన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ఆధ్యా త్మికతతోనే మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు.దుర్గమ్మ అనుగ్రహం అందరిపై ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,గ్రామ నాయకులు మచ్చ మురళి,తప్పట్ల శ్రీనివాస్,గందసిరి వెంకటేష్,రామగాని ఈశ్వర్ గౌడ్,నందరపు సాయిలు,నందరపు ఎల్లయ్య,కారింగుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు


మొదటిపేజీ తరువాయి..

అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు.హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ దర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసాల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ ప్రక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్‌స్టలెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

## జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

### మొత్తం ఓటర్లు 3లక్షల 99 వేలు ఉన్నట్లు వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.



# కన్నులపండగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి తులాభారం

### అశ్వవాహనంపై మాడవీధులలో ఊరేగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి







మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడ కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 9వ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో బెల్లం,చక్కర,పండ్లు,నాణేలతో వందలాది భక్తుల మధ్య కన్నులపండగగా తులాభారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తెల్లవారుజామున ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకాలతో పాటు తులసి అర్చన,అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో 9వ రోజు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారు భక్తులకు దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. శరన్న వరాత్రులను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకుంటున్నారు. సాయంత్రం 6:30 నిమిషాలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రాహ్మణులు,మహిళలు, భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య అశ్వవాహన సేవ వైభవంగా జరిగింది. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ ప్రాంగణంలో బెల్లం,పండ్లు, ధన,ధాన్యం, నారికేరాలతో వందలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండగగా స్వామివారికి తులాభారం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి మూర్తులకు ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం స్వామివారికి అష్టవాదన సేవ బ్రాహ్మణ మహిళలచే సంగీత సేవ తోపాటు చిన్నారులచె శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి గీతాలపై నృత్య సేవ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు శరన్నవరాత్రులు పురస్కరించుకొని అత్యంత వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతరాలు లేని నూతన సమాజం కోసం ప్రజలు ఉద్యమించాలి

### కుల దురహంకార హత్యలకు, అవమానుష కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



కొత్తగూడ సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి: కొత్తగూడ సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 153 వ ఆవిర్భావ వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు సభలు సమావేశాలు నిర్వహించాలనే పిలుపులో భాగంగా ఈరోజు కొత్తగూడ మండలం లోని స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడు కృష్ణ స్మారక భవనంలో కామ్రేడ్ పుల్లన్న అధ్యక్షతన కుల నిర్మూలన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సదస్సుకు ముఖ్య వక్తలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న, బండారి ఐలయ్య ను పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా గౌని ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సమస్త సంపదలను సృష్టించే శ్రామిక వర్గాలను కులాల వారీగా విభజించిన కుల వ్యవస్థ ను దానిని కాపాడుతున్న సనాతన ధర్మాన్ని, మనువాదాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో మహాత్మ జ్యోతిబాపూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని వారు అన్నారు. అంటరానితనం నేరం, కుల వివక్ష అవమానుషం, అని గత ఏడున్నర దశాబ్దాలుగా పాలకులు ఎన్ని చట్టాలు చేసిన ఎంత గొంతు చించుకున్న నేటికీ గ్రామీణ ప్రాంతాలలో గాని ఆధునిక నగరాలలో కూడా అమలు కాకుండా చేస్తున్న అగ్రకుల దురహంకానికి వ్యతిరేకంగా పోరాడాలని పరువు హత్యలకు కుల వివక్ష దాడులకు హిందూ మతోన్మాద కుట్రలకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియర్ రామస్వామి లాంటి మహనీయులు చేసిన పోరాట వారసత్వాన్ని విప్లవీకరించి కుల నిర్మూలన వర్గ పోరాటాలను నిర్వహించాలని వారు అన్నారు. కులాంతర మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని అంతరాలు లేని నూతన సమాజం కోసం ప్రజలు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న, బండారి ఐలయ్య లు పాల్గొని ప్రసంగించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం, నాయకులు మోకాళ్ళ మురలీకృష్ణ, బుర్కా వెంకటయ్య, ఆగబోయిన నరసక్క, వజ్జ సమ్మక్క, గట్టి సురేందర్, బుచ్చి రాములు, సోమయ్య, మేకపోతుల నాగేశ్వరరావు, రాకేష్, నరసింహ, యాకయ్య, కొటెం అచ్చన్న, గజ్జి లింగన్న, రాజమల్లు, పూర్ణచందర్, రాజా, నాగేష్, లక్ష్మయ్య, వీరారెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదం ఎలా జరిగిందంటే.. మంగళవారం ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఆర్చ్ నిర్మాణం జరుగుతోంది. ఈ సమయంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది.ఆర్చ్ ఒక్కసారిగా కుప్పకూలింది. 30 అడుగుల పైనుంచి కిందపడింది. శిథిలాల కింద పడి 9 మంది కార్మికులు చనిపోయారు. ఓ కార్మికుడు అత్యంత తీవ్రంగా గాయపడగా.. పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడ్డ వారిని స్టేన్‌లీ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై ది అవదీ పోలీస్ కమిషనరేట్ స్పందిస్తూ.. 'ఆర్చ్ ఎందుకు కూలిందో సరైన కారణంగా ఇంకా తెలియరాలేదు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.



# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

మొదటిపేజీ తరువాయి..

ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.




## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

### ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

### హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం, తదితరులు

హైదరాబాద్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి): సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి



సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్‌ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఓకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967